teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 209 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | బుధవారం | 27 నవంబర్ 2024 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

రాజ్యాంగాన్ని పరిరక్షిస్తామని ప్రతిజ్ఞ



02



### ఫ్యాన్సీ నెంబర్లతో రవాణాశాఖకు

## కాసుల వర్షం

ఫ్యాన్సీ నెంబర్లకు మొగ్గుచూపుతున్న వాహనదారులు

నెంబర్ల కోసం ఆన్ లైన్‌లో బిడ్డింగ్

9 నెంబర్లకు రూ. 52,52,283 ఆదాయం

హైదరాబాద్, నవంబర్ 26 (తీన్మార్ న్యూస్): ఫ్యాన్సీ నెంబర్లకు వాహనదారులు మొగ్గు చూపుతుండటంతో రవాణాశాఖకు కాసుల వర్షం కురిపిస్తుంది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఫ్యాన్సీ నెంబర్ల కోసం ఆన్ లైన్‌లో బిడ్డింగ్ వేస్తున్నారు. హైదరాబాద్ ఆర్టీఏ పరిధిలోని సెంట్రల్ జోన్ ఖైరతాబాద్ పరిధిలో మంగళవారం ఫ్యాన్సీ నెంబర్ల బిడ్డింగ్ ను ఆన్ లైన్ లో నిర్వహించారు. మొత్తం 9 నెంబర్లకు 52,52,283 ఆదాయం వచ్చినట్లు జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్

మిగతా 2 లో







# వైద్యశాఖ ప్రక్షాళనకు

# సర్కార్ ప్లాన్

ఒక్కో విభాగానికి పరిధిని కేటాయించనున్న ప్రభుత్వం

అకౌంట్‌బిలిటీ పెరుగుతుందని ప్రభుత్వం యోచన

కింది స్థాయి స్టాఫ్ నుంచి హెచ్‌వోడీల వరకు రూల్స్ ఫ్రేమ్

వైద్యశాఖ ప్రక్షాళనకు ప్రభుత్వం సిద్ధం అయింది. ఆరోగ్యశాఖలోని విభాగాల్లోని ఇంటర్ లింక్ చైన్‌ను తెంచి, ఒక్కో విభాగానికి స్పష్టమైన పరిధిని కేటాయించనున్నారు. దీని వల్ల డిపార్ట్‌మెంట్ అకౌంట్‌బిలిటీ పెరుగుతుందని ప్రభుత్వం భావిస్తున్నది.

తెలంగాణ బ్యూరో, నవంబర్ 26 (తీన్మార్ న్యూస్): ఈ మేరకు నూతన మార్గదర్శకాలను తయారు చేసేందుకు సర్కార్ కసరత్తు చేస్తున్నది. కింది స్థాయి స్టాఫ్ నుంచి హెచ్‌వోడీల వరకు రూల్స్ ఫ్రేమ్ చేయనున్నారు. బాధ్యతలు, విధులపై స్పష్టంగా క్లారిటీ ఇవ్వనున్నారు. పబ్లిక్ హెల్త్, వైద్యవిధాన పరిషత్, డైరెక్టర్ ఆఫ్‌మెడికల్ ఎడ్యుకేషన్

మిగతా 2 లో





## మరోసారి తెరమీదకు రాహుల్ గాంధీ భారత పౌరసత్వం

పౌరసత్వం రద్దు చేయాలని కోర్టును ఆశ్రయించిన బీజేపీ నేత

న్యూ ఢిల్లీ, నవంబర్ 26 (తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ పార్టీ కీలక నేత, మాజీ ప్రధాని మనువడు, పార్లమెంట్ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ భారత పౌరసత్వం వ్యవహారం మరోసారి తెరమీదకు

మిగతా 2 లో



## ఏఈ పై కాళేశ్వరం కమిషన్ సీరియస్

ఆర్డర్ ప్రకారం కట్టకపోవడంపై ఆగ్రహం వ్యక్తం

అడిగిన ప్రశ్నలకు అధికారుల నుండి సమాధానం..?

తెలంగాణ బ్యూరో, నవంబర్ 26 (తీన్మార్ న్యూస్): కాళేశ్వరం కమిషన్ విచారణ రెండో రోజు ముగిసింది. జస్టిస్ పినాకి చంద్ర ఘోష్ నేతృత్వంలో కాళేశ్వరం కమిషన్ విచారణ కొనసాగుతున్న

మిగతా 2 లో

## డిసెంబర్ 15,16న గ్రూప్ 2 పరీక్షకు ఏర్పాట్లు

ఇప్పటికే పరీక్షా కేంద్రాల ఏర్పాటు ప్రక్రియను పూర్తి

వచ్చే నెల 9న అందుబాటులోకి ఎగ్జామ్ హాల్ టికెట్లు





02

## మాగనూర్ పాఠశాలలో ఫుడ్ పాయిజన్

పాఠశాలలో మరోసారి ఫుడ్ పాయిజన్ ఘటన కలకలం

మధ్యాహ్న భోజనం అనంతరం అస్వస్థతకు గురైన విద్యార్థులు

తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన సీఎం రేవంత్ రెడ్డి



.. వివరాలు 2లో



## తెలంగాణలో విమానాశ్రయాల అభివృద్ధి సంకల్పంతో ఉన్నాం

వరంగల్‌లో ఎయిర్ పోర్టును 100 శాతం పూర్తి చేస్తాం

కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు

.. వివరాలు 2లో



## ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేరుస్తుంది

*రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ (సీతక్క)*

జయశంకర్ భూపాలపల్లి, నవంబర్ 26 (తీన్మార్ న్యూస్): ప్రజలకు ఇచ్చిన హామీలను తమ ప్రభుత్వం నెరవేరుస్తుందని మంత్రి సీతక్క అన్నారు. రాష్ట్ర పంచాయతీరాజ్, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండల

మిగతా 2 లో

# సామాజిక న్యాయం కాంగ్రెస్‌తోనే సాధ్యం



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

తెలంగాణ బ్యూరో, నవంబర్ 26 (తీన్మార్ న్యూస్): అన్ని వర్గాలకు సామాజిక న్యాయం కాంగ్రెస్‌తోనే సాధ్యమని, రాహుల్ గాంధీ నాయకత్వంలో అందరికి సామాజిక న్యాయం జరుగుతోందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. జాతీయ రాజ్యాంగ దినోత్సవం (నవంబర్ 26) పురస్కరించుకుని దేశ రాజధాని ఢిల్లీలో ఏఐసీసీ ఆధ్వర్యంలో సంవిధాన్ రక్షక్ అభియాన్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే, లోక్ సభ పక్ష నేత రాహుల్ గాంధీ, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి

మిగతా 2 లో





## ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ నియామక ఫలితాలు విడుదల

24 మందిని ఎంపిక చేసిన టీజీపీఎస్సీ

హైదరాబాద్, నవంబర్ 26 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ నియామక ఫలితాలు విడుదలయ్యాయి. ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ ఉద్యోగాలకు 24 మందిని టీజీపీఎస్సీ ఎంపిక చేసింది. ఐపీఎం పబ్లిక్ హెల్త్ లేబొరేటరీలు, ఫుడ్ అడ్మినిస్ట్రేషన్ శాఖలో 24 పోస్టుల

మిగతా 2 లో

## సీఎం అయ్యాక కూడా తమ మీద రేవంత్‌రెడ్డికి ఫ్రస్ట్రేషన్



ఏం మాట్లాడుతున్నారో అర్థం కావడం లేదని ఆరోపనలు

రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి కేటీఆర్ ఫైర్

హైదరాబాద్, నవంబర్ 26 (తీన్మార్ న్యూస్): సీఎం అయ్యాక కూడా తమ మీద రేవంత్‌రెడ్డికి ఫ్రస్ట్రేషన్ ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఫైర్ అయ్యారు. ఇవాళ హైదరాబాద్ లోని తెలంగాణ భవన్ లో ఆయన మీడియాతో మాట్లాడుతూ సీఎం ఏం మాట్లాడుతున్నారో కూడా ఆయనకు అర్థం కావడం లేదని ఆరోపించారు. జాతీయ ప్రాజెక్టులు కూడా అదానీ కి బీఆర్ఎస్ ఇచ్చిందని ఇష్టం

మిగతా 2 లో

## భవిష్యత్ తరాలకు మంచి జీవనాన్ని కల్పించడమే హైడ్రా లక్ష్యం

హైడ్రా కమిషనర్ రంగనాథ్



హైదరాబాద్, నవంబర్ 26 (తీన్మార్ న్యూస్): పట్టణీకరణ వేగంగా జరుగుతున్న క్రమంలో పర్యావరణాన్ని, ప్రకృతి వనరులను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ పిలుపునిచ్చారు. మంగళవారం (నవంబర్ 26) సీఎస్ఐఆర్ ఆధ్వర్యంలో అర్బన్ లేక్ మేనేజ్మెంట్ అనే అంశంపై బేగంపేట్‌లోని పర్యాటక భవన్‌లో సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరై కమిషనర్ రంగనాథ్ ప్రసంగించారు. భవిష్యత్ తరాలకు

మిగతా 2 లో





## నగరంలో ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

ట్రాఫిక్ నియంత్రణను పోలీస్ విభాగం అత్యంత ప్రాధాన్యత

కమిషనర్ల సమన్వయంతో ట్రాఫిక్ నియంత్రణపై దృష్టి

.. వివరాలు 2లో



# వైద్యశాఖ ప్రక్షాళనకు సర్కార్ ప్లాన్

మొదటి పేజీ తరువాయి
విభాగాలను సులువైన అడ్మినిస్ట్రేషన్, పేషెంట్ కేర్ సేవలు అందించేలా తీర్చిదిద్దనున్నారు. ఇందుకోసం ఇతర రాష్ట్రాల విధానాలను పరిశీలిస్తున్నారు. గతంలో వైద్యారోగ్యశాఖ ఉన్నతాధికారులు తమిళనాడు, ఒరిస్సా, కేరళ వంటి రాష్ట్రాల్లో పర్యటించారు. మెరుగైన విధానాలపై గతంలోనే ఓ నివేదికను సర్కారుకు అందజేశారు. అందులోని స్కీమ్స్, ప్రోగ్రామ్, అడ్మినిస్ట్రేషన్ రూల్స్‌ను మన స్టేట్‌లో ఇంప్లిమెంట్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తున్నది. ఇటీవల వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా పలుమార్లు ఉన్నతాధికారులతో రివ్యూ నిర్వహించి, రూల్స్ మార్చాల్సిందేనంటూ సూచించారు. ఫాస్ట్ అడ్మినిస్ట్రేషన్, వైద్యసేవల్లో సూపర్‌క్వాలిటీ ఉండేలా రూపాంతరం చెందాలని నొక్కి చెప్పారు. ఈ నేపథ్యంలో ఆరోగ్య శాఖ ప్రక్షాళనకు సర్వం సిద్ధం అవుతున్నది.

**కన్‌ఫ్యూజ్ సిస్టమ్.. కమాండింగ్ కరవు?**

వైద్యారోగ్యశాఖలోని నర్సింగ్ ఆఫీసర్ కేడర్ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో ఉన్నారు. అయితే వీరి రిక్రూట్‌మెంట్, సాలరీలు, సర్వీస్ రూల్స్ అన్నీ పబ్లిక్ హెల్త్ విభాగం మానిటరింగ్ చేస్తుంటుంది. కానీ వీళ్లలో మెజార్టీ స్టాఫ్ డైరెక్టర్ ఆఫ్‌మెడికల్ ఎడ్యుకేషన్ పరిధికి చెందిన మెడికల్ కాలేజీల అనుబంధ ఆస్పత్రుల్లో పనిచేస్తున్నారు. ఉద్యోగం, సర్వీస్, తదితర అంశాల్లో సమస్యలు వస్తే పరిష్కరించడం సవాల్‌గా మారుతుంది. అంతేగాక హెచ్‌వోడీలు వేర్వేరుగా ఉండడం, పర్యవేక్షణ లోపించడంతో కొందరు ఉద్యోగుల పనితీరు సరిగా ఉండడంలేదు. కొందరు ఉద్యోగులైతే డీఎంఈ పరిధిలోని ఆఫీసర్ల మాట వినడం లేదని ఉన్నతాధికారులు ఆస్పత్రుల విజిట్‌లో గుర్తించారు. దీంతో జవాబుదారీతనం పెంచేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది. పబ్లిక్ హెల్త్, టీవీవీపీ, డీఎంఈ, టీఎస్ఎంఎస్ ఐడీసీ, డ్రగ్స్, ఫుడ్ సేఫ్టీ, తదితర విభాగాల్లోని కొన్ని కేడర్లలోనూ ఇలాంటి సమస్యలు ఉన్నాయి. మరోవైపు ఆస్పత్రుల అడ్మిషన్లు, చికిత్సలోనూ ఇలాంటి సిచ్వేషన్ ఉన్నది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాలు పబ్లిక్ హెల్త్ విభాగం పరిధిలో ఉంటాయి. జిల్లా, ఏరియా ఆస్పత్రులు తెలంగాణ వైద్య విధాన పరిషత్‌లో ఉండగా, మెడికల్ కాలేజీలకు అనుబంధ ఆస్పత్రులుగానూ ఉండగా, మెడికల్ కాలేజీలకు అనుబంధ ఆస్పత్రులుగానూ కొన్ని డిస్ట్రిక్ట్ హాస్పిటల్స్ కన్వర్ట్ చేశారు. దీంతో ఒక పేషెంట్‌ను ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి ఏరియా, జిల్లా ఆస్పత్రులకు రిఫర్ చేయడం సమస్యగా మారుతోంది. వేర్వేరు హెచ్‌వోడీల పరిధిలో ఉండటంతో కోఆర్డినేట్ లోపించి, అడ్మిషన్లలో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. తద్వారా ఎమర్జెన్సీ పేషెంట్లకు గోల్డెన్ హవర్ వంటివి మిస్ అవుతున్నాయి. దీంతో పేషెంట్ల చికిత్స అన్నింటకీ ఒకే లైన్ సిస్టమ్ ఉండేలా కొత్త నిబంధనలు తెచ్చేందుకు సర్కారు ప్రయత్నిస్తున్నది.

**హెచ్‌వోడీలకు క్లారిటీ?**

ఓ జిల్లాలోని పేషెంట్ల చికిత్సలో సమస్య, ఆస్పత్రుల డెవలప్‌మెంట్‌లో ఇబ్బందులు వస్తే హెచ్‌వోడీలను కో-ఆర్డినేట్ చేయడం ఉన్నతాధికారులకు సవాల్‌గా మారింది. డీఎంహెచ్‌వో, డీసీహెచ్, డ్రగ్, ఫుడ్ ఆఫీసర్లకు ఇంటర్ లింక్ నిబంధనలు ఉన్నాయి. దీని వలన ఆరోగ్యశాఖ మంత్రి, హయ్యర్ ఆఫీసర్ల నుంచి ఆదేశాలిచ్చినా, జిల్లా స్థాయిలోని అధికారులు తమ పరిధి కాదంటూ ఒకరికొకరు డిలే చేస్తున్నారు. దీంతో ఒక్కో విభాగానికి నిర్దిష్టమైన గైడ్‌లైన్స్ ఇవ్వనున్నారు. ఇక హెడ్ ఆఫీసులోని హెచ్‌వోడీ సర్వీస్ రూల్స్‌లోనూ మార్పులు చేయనున్నారు. ఇంత కాలం సీనియారిటీ బేస్డ్‌లో ఎంపిక చేస్తూ వచ్చారు. కానీ ఇక నుంచి సీనియారిటీ ఒకటే కాకుండా, సమర్థవంతంగా వర్క్ చేసే వాళ్లను సర్కారే ఎంపిక చేసేలా నిబంధనలు రూపొందించనున్నారు. పబ్లిక్ హెల్త్ డైరెక్టర్, డీఎంఈ, టీవీవీపీ కమిషన్, డ్రగ్ కంట్రోల్ అథారిటీ వంటి పోస్టులకు ఈ రూల్ తీసుకురానున్నారు.

## సీఎం అయ్యాక కూడా తమ మీద రేవంత్‌రెడ్డికి ఫ్రస్ట్రేషన్

మొదటి పేజీ తరువాయి
వచ్చినట్లుగా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. జాతీయ ప్రాజెక్టులకు రాష్ట్ర ప్రభుత్వం ఎక్కడైనా టెండర్లు పిలుస్తుందా అని ప్రశ్నించారు. ఏది పడితే అది మాట్లాడితే భగవద్గీత శ్లోకాలు అయిపోవని ఆయన సీరియస్ అయ్యారు. కోపం, బాధతో సోమవారం ప్రెస్‌మీట్‌లో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారని గుర్తు చేశారు. అదానీ ని తాము ఎంకరేజ్ చేయలేదని, తాము రెడ్ సిగ్నల్ చూపిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం రెడ్ కార్పెట్ వేసిందని మండిపడ్డారు. పదేపదే తనను రేవంత్‌రెడ్డి తనను సైకో అని సంబోధిస్తున్నారని తాను సైకో అయితే రేవంత్ శాడిస్టా అని గరం అయ్యారు. అధికారంలో ఉన్న నాడు కూడా తాము అదానీ తో బహిరంగంగానే కలిశామని వారి లాగా రహస్యంగా ములాఖత్ కాలేదని కేటీఆర్ అన్నారు.

## మాగనూర్ పాఠశాలలో ఫుడ్ పాయిజన్



నారాయణపేట జిల్లా, నవంబర్ 26 (తీన్మార్ న్యూస్): నారాయణపేట జిల్లా మాగనూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మరోసారి ఫుడ్ పాయిజన్ ఘటన కలకలం రేపింది. 2024, నవంబర్ 26వ తేదీన స్కూల్లో మధ్యాహ్న భోజనం చేసిన విద్యార్థులు అస్వస్థతకు గురి అయ్యారు. కలుషిత ఆహారం తిని 30 మంది విద్యార్థులు వాంతులు, తల నొప్పి, కడుపు నొప్పితో బాధపడ్డారు. వెంటనే అప్రమత్తమైన పాఠశాల సిబ్బంది అస్వస్థతకు గురి అయిన విద్యార్థులను మక్తల్ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం విద్యార్థుల పరిస్థితి నిలకడగానే ఉన్నట్లు సమాచారం. వారం వ్యవధిలోనే ఇదే మాగనూరు స్కూల్లో రెండోసారి ఫుడ్ పాయిజన్ కావడం గమనార్హం. 2024 నవంబర్ 20వ తేదీన కూడా మాగనూర్ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ అయి దాదాపు 100 మంది విద్యార్థులు అస్వస్థతకు గురైన విషయం తెలిసిందే. ఈ ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన సీఎం రేవంత్ రెడ్డి చర్యలకు ఉపక్రమించారు. మండల విద్యాధికారి, జిల్లా విద్యాధికారితో పాటు పలువురుని సస్పెండ్ చేసి.. మరికొందరికి షోకాజ్ నోటీసులు ఇచ్చారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనం తయారు చేసే ఏజెన్సీ కాంట్రాక్ట్‌ను రద్దు చేశారు. ఇదిలా ఉండగానే అదే మాగనూర్ పాఠశాలలో మరోసారి ఫుడ్ పాయిజన్ కావడం కలకలం రేపుతోంది.

## సామాజిక న్యాయం కాంగ్రెస్‌తోనే సాధ్యం



మొదటి పేజీ తరువాయి
తదితర కీలక నేతలు హాజరయ్యారు. ఈ సందర్భం సీఎం రేవంత్ మాట్లాడుతూ దేశంలో రాజ్యాంగ పవిత్రతను కాపాడింది కాంగ్రెస్ పార్టీనేనని అన్నారు. గాంధీ పరివార్ రాజ్యాంగాన్ని కాపాడే ప్రయత్నం చేస్తుంటే మోడీ పరివార్ రాజ్యాంగాన్ని విచ్ఛిన్నం చేస్తోందని ఫైర్ అయ్యారు. రాజ్యాంగ పరిరక్షణలో రాహుల్ గాంధీ వెంట దేశ ప్రజలంతా ఉన్నారన్నారు. ప్రతి ఒక్క వర్గానికి కాంగ్రెస్ పార్టీ న్యాయం చేసిందని ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్లు కాపాడింది కాంగ్రెస్సేనని వ్యాఖ్యానించారు. కుల గణనతోనే ప్రజల సామాజిక, ఆర్థిక పరిస్థితులు తెలుస్తాయని ఇందుకోసమే దేశవ్యాప్తంగా కుల గుణన కోసం కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని తెలిపారు. దేశంలో సామాజిక న్యాయాన్ని అందించింది ఒక్క కాంగ్రెస్ పార్టీనేనని అన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మాట ప్రకారమే తెలంగాణలో కుల గణన చేపట్టామని కుల గణన సర్వే ఇప్పటి వరకు 92 శాతం పూర్తి అయ్యిందని వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టబోయే జన గణన సర్వేలోనూ కులాల లెక్కలు తీయాలని ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు.

## తెలంగాణలో విమానాశ్రయాల అభివృద్ధి సంకల్పంతో ఉన్నాం



న్యూ ఢిల్లీ, నవంబర్ 26 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో విమానాశ్రయాలను అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ఉన్నామని వరంగల్‌లో ఎయిర్ పోర్టును 100 శాతం పూర్తి చేస్తామని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి.. మంగళవారం (నవంబర్ 26) కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడుతో భేటీ అయ్యారు. తెలంగాణలో కొత్త ఎయిర్ పోర్టుల గురించి ఇరువురు చర్చించారు. అనంతరం రామ్మోహన్ నాయుడు మీడియాతో మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి వరంగల్‌తో పాటు మూడు ప్రాంతాల్లో ఎయిర్ పోర్టులు నిర్మించాలని కోరారని తెలిపారు. వరంగల్‌లో విమానాశ్రయం ఏర్పాటుకు అదనంగా కొత్తగూడెం దగ్గర ఎయిర్‌పోర్ట్‌కు అనువైన స్థలం ఉందని సీఎం చెప్పారని స్థల పరిశీలన కోసం త్వరలో కొత్తగూడెంకు సాంకేతిక బృందాన్ని పంపుతామన్నారు. పెద్దపల్లి, భద్రాద్రి కొత్తగూడెం విషయంలో ఫీజిబిలిటి స్టడీ చేయాల్సి ఉందని నివేదిక సానుకూలంగా వస్తే భూసేకరణకు వెళ్లొచ్చని స్పష్టం చేశారు. ఆదిలాబాద్‌లో ఎయిర్ పోర్టు ఏర్పాటు చేయడానికి రక్షణ శాఖ అంక్షలు ఉన్నాయని ఈ విషయంపై సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్‌తో చర్చిస్తారని తెలిపారు. తెలుగు రాష్ట్రాల్లో ఎయిర్ పోర్టుల ఏర్పాటుకు ప్రాధాన్యమిస్తామన్న మంత్రి.. ఎయిర్ పోర్టుల ద్వారా ఉపాధి లభిస్తోందన్నారు. సీఎం రేవంత్ రెడ్డితో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ రామ్మోహన్ నాయుడితో భేటీ అయ్యారు.

# నగరంలో ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు




హైదరాబాద్, నవంబర్ 26 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్ మహానగరంలో ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ట్రాఫిక్ నియంత్రణను పోలీస్ విభాగం అత్యంత ప్రాధాన్యంగా తీసుకోవాలని ఆదేశించింది. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ల పోలీస్ అధికారులు, మున్సిపల్ జోనల్ కమిషనర్ల సమన్వయంతో ట్రాఫిక్ నియంత్రణపై దృష్టి పెట్టాలని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. ఆపరేషన్ రోప్‌లో భాగంగా ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు ఫుట్ పాత్ ఆక్రమణలను పోలీసులు తొలగించనున్నారు. ఫిల్మ్ నగర్ నుంచి టోలిచౌకి మెజెస్టిక్ గార్డెన్స్ వరకు రెండు క్యారేజ్‌వేలలో ఆపరేషన్ రోప్‌ను చేపట్టనున్నారు. ట్రాఫిక్ పోలీసులు, అధికారులతో కలిసి ఆపరేషన్ రోప్‌లో హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ పాల్గొననున్నారు.

**ట్రాఫిక్ జాం..**

ఆపరేషన్ రోప్ కార్యక్రమంలో చాలా ప్రాంతాల్లో యూటర్న్‌లను మూసివేసి, కొత్తగా యూటర్న్‌లను క్రియేట్ చేసి వాహనాల వేగం పెరిగేలా ట్రాఫిక్ పోలీసులు చర్యలు చేపట్టారు. ఇదే కొన్నిచోట్ల ఇబ్బందులను తెచ్చి పెడుతోంది. ముఖ్యంగా చెక్‌పోస్టు వైపు నుంచి వచ్చే వాహనదారులు జర్నలిస్టు కాలనీకి వెళ్లాలన్నా, రోడ్డు నంబర్ 45 మీదుగా కేబుల్ బ్రిడ్జి ఫ్లైవోవర్‌పైకి వెళ్లాలన్నా ఫిల్మ్‌నగర్‌లో యూటర్న్ తీసుకోవాల్సి ఉంటుంది. కానీ చాలా మంది వాహనదారులు రోడ్డు నంబర్ 45కి వెళ్లే దారిలో మూసివేసిన యూటర్న్ వద్ద గానీ, జర్నలిస్టు కాలనీ వద్ద మూసివేసి వన్‌వే మాత్రమే పెట్టిన యూటర్న్ వద్ద గానీ వాహనాలు మళ్లిస్తున్నారు. అదే సమయంలో అవతలి వైపు నుంచి వస్తున్న వాహనాలు కూడా యూటర్న్ తీసుకోవడానికి ప్రయత్నించడంతో ట్రాఫిక్ జాం అవుతోంది. నిబంధనల ప్రకారం యూటర్న్ తీసుకునే వాహనదారుల ఎదుటివారితో గొడవకు దిగుతున్నారు. ఈ తరహా గొడవలు జూబ్లీహిల్స్‌లో రోజూ ఎక్కడోచోట జరుగుతూనే ఉన్నాయి. యూటర్న్ దూరంగా ఉందని రెండు రోజుల క్రితం ఇద్దరు బీటెక్ విద్యార్థులు బైక్‌పై రాంగ్ రూట్‌లో వెళ్లి ప్రమాదానికి గురయ్యారు. ఒక విద్యార్థి మృతి చెందగా, మరో విద్యార్థి తీవ్రగాయాలతో చికిత్స పొందుతున్నాడు. ఇటీవల జూబ్లీహిల్స్ పరిధిలో బైక్‌పై వెళ్తున్న అన్నదమ్ములు రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. తమ్ముడు మృతి చెందాడు. అన్న తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. యూ టర్న్ తీసుకుంటుండగా ఓ వాహనదారుడు రాంగ్‌రూట్లో వచ్చి వీరి వాహనాన్ని ఢీ కొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదాలు ఆయా కుటుంబాల్లో తీరని విషాదాన్ని నింపాయి. త్వరగా వెళ్లాలని, దూరాభారమని రాంగ్ రూట్లో వెళ్లి కొందరు ప్రాణాల మీదికి తెచ్చుకుంటున్నారు. ఇవే కాదు చాలా ప్రమాదాలకు తొందరపాటే కారణమవుతోంది.

**త్వరగా వెళ్లాలని**

ఏటా రోడ్డు ప్రమాదాల బారిన పడి వేలాది మంది మృత్యువాత పడుతున్నారు. కొన్నివేల మంది క్షతగాత్రులు కాళ్లూ, చేతులు కోల్పోతున్నారు. ముఖ్యంగా చాలా మంది వాహనదారులు యూ టర్న్‌ల దగ్గరకు వెళ్లకుండా, రాంగ్‌రూట్ (అపసవ్య దిశ)లో వెళ్తున్నారు. సమయం ఆదా చేయాలనుకోవడం, త్వరగా వెళ్లాలనే ఆరాటం, యూటర్న్‌లు దూరంగా ఉంటడం, దూరాభారంతో పెట్రోల్ ఖర్చు అవుతుందనే భావనతో కొంతమంది ఇష్టానుసారంగా రాంగ్ రూట్లో వెళ్తున్నారు. ఎదురుగా వస్తున్న వాహనాలను ఢీకొట్టి ప్రమాదాలకు గురవుతున్నారు.

**నిర్లక్ష్యం..రాంగ్ డ్రైవింగ్**

డివైడర్లు, యూటర్న్‌లను తప్పించుకోడానికి రాంగ్‌సైడ్ డ్రైవింగ్ చేస్తున్నారు. ఎక్కడపడితే అక్కడే కార్లు, ఆటోలను పార్కింగ్ చేస్తూ ఫుట్‌పాత్‌లనూ కబ్జా చేస్తున్నారు. దీంతో ట్రాఫిక్ సమస్య మరింత జఠిలంగా మారుతోంది. నిబంధనల ఉల్లంఘనే ప్రధాన సమస్యగా మారుతోందని అధికారులు వాపోతున్నారు. ర్యాష్ డ్రైవింగ్, ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపడం, సబ్ రోడ్ నుంచి మెయిన్‌రోడ్డుకు కనెక్ట్ అయ్యే సమయంలో వేగంగా దూసుకెళ్లడం, ఓవర్ టేకింగ్, డివైడర్‌లు లేని రోడ్ల ప్రాంతాల్లో, రెడ్ సిగ్నల్ పడిన వేళల్లో దూసుకెళ్లడం ప్రమాదాలకు కారణమవుతున్నాయని చెబుతున్నారు. కాస్తముందు జాగ్రత్త, ఆలోచనతో డ్రైవ్ చేస్తే ఎన్నో ప్రమాదాలను అరికట్టే అవకాశముందని ట్రాఫిక్ పోలీసులు సూచిస్తున్నారు.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

### రాజ్యాంగాన్ని పరిరక్షిస్తామని ప్రతిజ్ఞ

దేవరకద్ర, నవంబర్ 26(తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా మదనాపురం మండలం కేంద్రంలో మరియు శంకరమ్మ పేట గ్రామంలో రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. రాజ్యాంగ పరిరక్షణకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ ప్రజలందరికీ న్యాయం, స్వేచ్ఛ సమానత్వం, సౌభారతృత్వాన్ని అందిస్తూ రూపొందించబడిన ఘనమైన రాజ్యాంగం భారత రాజ్యాంగం అని అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం మనది అని, దేశాన్ని ఒకే తాటిపై తెచ్చే రాజ్యాంగం మనదని, అలాంటి రాజ్యాంగాన్ని అందరూ గౌరవించుకొని బాధ్యతగల పౌరులుగా ఉందామని తెలిపారు. కుల మత వర్గ ప్రాంతీయ బేధాలు లేకుండా వ్యక్తి స్వేచ్ఛగా బ్రతికే అవకాశాన్ని భారత రాజ్యాంగం కల్పించిందన్నారు.అంబేద్కర్ రాజ్యాంగాన్ని రక్షించుకోలేకపోతే భారతదేశం అంధకారంలోకి నెట్టి వేయబడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రెసిడెంట్ పి.కృష్ణయ్య, కురుమన్న,శ్రవణ్ కుమార్, పసుపుల కృష్ణ, బాల్రాజ్, మన్యం తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యాన్సీ నెంబర్లతో రవాణాశాఖకు కాసుల వర్షం

మొదటి పేజీ తరువాయి
రమేష్ తెలిపారు. ఇందులో TG 09 D 0001 నెంబర్‌కు రూ. 11,11,111 లకు అమ్ముడు పోయి రికార్డులో నిలిచింది. అలాగే TG 09 D 0009 నెంబర్ కు 10,40,000, TG 09 C 9999 నెంబర్ కు 7,19,999, TG 09 D 0006 నెంబర్ కు రూ.3,65,000, TG 09 D 0005 నెంబర్ కు రూ. 3,45,000, TG 09 D 0007 నెంబర్ కు 2,06,569లు, TG 09 D 0019 నెంబర్ కు 1,95,009, TG 09 D 0099 నెంబర్ కు 1,85,000లు, TG 09 D 0077 నెంబర్ కు రూ.1,17,789 వచ్చినట్లు జేటీసీ తెలిపారు.

## డిసెంబర్ 15,16న గ్రూప్ 2 పరీక్షకు ఏర్పాట్లు

హైదరాబాద్, నవంబర్ 26 (తీన్మార్ న్యూస్): వచ్చే నెల 15,16న గ్రూప్ 2 పరీక్ష నిర్వహించేందుకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) ఏర్పాట్లు చేస్తోంది. ఇప్పటికే పరీక్షా కేంద్రాల ఏర్పాటు ప్రక్రియను పూర్తి చేసింది. వచ్చే నెల 9 నుంచి గ్రూప్ 2 ఎగ్జామ్ హాల్ టికెట్లను టీజీపీఎస్సీ వెబ్ సైట్ నుంచి డౌన్ లోడ్ చేసుకోవచ్చని అధికారులు ప్రకటించారు. అయితే, డిసెంబరులోనే ఆర్ఆర్ బీ పరీక్ష ఉందని, గ్రూప్ 2 పరీక్ష వాయిదాపడే అవకాశం ఉందని ప్రచారం మొదలైంది. డిసెంబర్ 16, 17, 18న ఆర్ఆర్ బీ జేఈ, ఇతర పరీక్షలు ఉన్నాయి. ఈ పరీక్షలు డిప్లొమా, ఐటీఐ క్వాలిఫికేషన్ తోనే ఉన్నాయి. ఈ నేపథ్యంలో గ్రూప్ 2 పరీక్షకు ఆర్ఆర్ బీ పరీక్షతో ఎలాంటి ఆటంకం ఉండబోదని, పరీక్షలు యథాతథంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని టీజీపీఎస్సీ అధికారులు చెప్పారు.

## మరోసారి తెరమీదకు రాహుల్ గాంధీ భారత పౌరసత్వం

మొదటి పేజీ తరువాయి
వచ్చింది. గతంలో రాహుల్ గాంధీ భారత పౌరుడు కాదని ఆయనకు బ్రిటీష్ పౌరసత్వం ఉందని వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. అయితే ఇదే విషయంపై బ్రిటీష్ పౌరసత్వం కలిగిన రాహుల్ గాంధీ భారత పౌరసత్వం కూడా కలిగి ఉన్నాడని రెండు దేశాల్లో పౌరసత్వాన్ని కలిగి ఉండటంతో రాహుల్ గాంధీ భారత పౌరసత్వం రద్దు చేయాలని, దీనిపై సీబీఐ దర్యాప్తు చేయాలని, కర్ణాటక బీజేపీ నేత విఘ్నేశ్ కోర్టును ఆశ్రయించారు. ఈ విషయంపై నేడు విచారణ జరగ్గా రాహుల్ గాంధీ భారత పౌరసత్వం రద్దు కు సంబంధించి హోం శాఖకు ఫిర్యాదులు అందాయని ఈ విషయంపై తాము చర్యలు ప్రారంభించినట్లు అలహాబాద్ హై కోర్టుకు కేంద్రం తెలిపింది. అలాగే డిసెంబర్ 19న జరిగే తదుపరి విచారణలో రాహుల్ గాంధీ పౌరసత్వం పై నమోదైన ఫిర్యాదులకు కేంద్ర హోం శాఖ తీసుకున్న చర్యలను వెల్లడించాలని కోర్టు ఆదేశించింది. దీంతో రాహుల్ గాంధీ భారత పౌరసత్వం రద్దుపై ఆ రోజు కీలక విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## ఏఈ పై కాళేశ్వరం కమిషన్ సీరియస్

మొదటి పేజీ తరువాయి
సంగతి తెలిసిందే. మంగళవారం కమీషన్ ముందు మొత్తం 16 మంది ఇంజినీరింగ్ అధికారులు హాజరైయ్యారు. ఆఫిడవిట్‌లో పేర్కొన్న తప్పుడు సమాచారంపై గంగం వేణుబాబు అనే ఏఈ పై కమిషన్ సీరియస్ అయింది. బ్లాకుల నిర్మాణంలో ఆర్డర్ ప్రకారం కట్టకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. కమిషన్ అడిగిన ప్రశ్నలకు అధికారులు సరైన సమాధానం ఇవ్వనట్లు తెలుస్తుంది. 2 ఏ బ్లాక్‌కు సంబంధించిన అంశంపై డిజైన్ల విషయంలో ఇంజినీరింగ్ అధికారి తప్పుడు సమాచారం ఇచ్చారు. బహిరంగ విచారణలో ప్రమాణం చేసి కూడా ఎలా తప్పు చెబుతావంటూ కమిషన్ ప్రశ్నించింది. క్రిమినల్ కోర్టుకు రెఫర్ చేస్తే సీరియస్ యాక్షన్ ఉంటుందని ఓ ఇంజినీర్‌ను కమిషన్ హెచ్చరించింది. బ్లాకుల నిర్మాణంలో రిటైర్డ్ ఈఎన్సి నల్ల వెంకటేశ్వర్లు ఆదేశంతోనే ముందుకెళ్ళామని డీఈ బండారు భద్రయ్య చెప్పారు. ప్లేస్మెంట్ రిజిస్టర్స్, మెజర్మెంట్ బుక్స్‌పై అధికారుల సంతకాలు తీసుకొని పంపించింది. రేపు మరో 18 మంది ఇంజినీర్ అధికారులను కమిషన్ విచారించనున్నట్లు తెలుస్తుంది.

## భవిష్యత్ తరాలకు మంచి జీవనాన్ని కల్పించడమే హైడ్రా లక్ష్యం

మొదటి పేజీ తరువాయి
మంచి వాతావరణాన్ని, మెరుగైన జీవనాన్ని అందించడానికే రాష్ట్ర ప్రభుత్వం హైడ్రాను ఏర్పాటు చేసిందని తెలిపారు. ప్రకృతి వైపరీత్యాల నుంచి ప్రజలకు రక్షణ కల్పించడం, ప్రభుత్వ ఆస్తులు కాపాడడం, చెరువుల పరిరక్షణ, ప్రజావసరాల కోసం కేటాయించిన పార్కులను, రహదారులు కబ్జాలకు గురికాకుండా కాపాడడమే హైడ్రా ముఖ్య ఉద్దేశమని స్పష్టం చేశారు. హైదరాబాద్ నగరంలో 61 శాతం చెరువులు ఇప్పటికే కనుమరుగయ్యాయని.. ఇంకా మిగిలిన 39 శాతం చెరువులను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని అన్నారు. నగరంలో చెరువులు ఎన్ని ఉన్నాయి, చెరువుల విస్తీర్ణం ఎంత అనే దానితో పాటు చెరువుల ఎఫ్టీఎల్, బఫర్ జోన్లను నిర్ధారించే పనిని హైడ్రా చేపట్టిందని తెలిపారు. గొలుసు కట్టు చెరువుల వ్యవస్థ దెబ్బ తినడం వల్లే నగరంలో 2 సెంటీ మీటర్ల వర్షం పడినా రహదారులు నీట మునుగుతున్నాయని పేర్కొన్నారు.

## ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ నియామక ఫలితాలు విడుదల

మొదటి పేజీ తరువాయి
భర్తీకి తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (%ు+ూాజ%) 2022 జులై 21న నోటిఫికేషన్ ఇచ్చింది. రాష్ట్రవ్యాప్తంగా 16 వేల 381 మంది దరఖాస్తు చేయగా... 2022 నవంబరు 7న రాతపరీక్ష నిర్వహించారు. ఈనెల 7, 8 తేదీల్లో ధ్రువపత్రాల పరిశీలన ప్రక్రియ పూర్తి చేసి.. ఇవాళ తుది ఫలితాలను ప్రకటించారు. ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థుల వివరాలు %ంజూం౮.స్రశీజ.ఱఅ%లో ఉన్నాయని కమిషన్ కార్యదర్శి నవీన్ నికోలస్ తెలిపారు.

## ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేరుస్తుంది

మొదటి పేజీ తరువాయి
కేంద్రంలో జరిగిన ప్రజా పాలన విజయోత్సవ సభలోకు హాజరైన మాట్లాడారు. గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీలు కడుతున్నామన్నారు. మహిళలను లక్షధికారులను చేసేందుకు 19 రకాల వ్యాపారాలను గుర్తించినట్లు తెలిపారు. మహిళలు తయారు చేసిన వస్తువులను హైదరాబాద్ శిల్పారామంలో అమ్ముకునే ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరంలో 53 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని మంత్రి తెలిపారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ఓర్వ లేక ప్రతిపక్షాలు గగ్గోలు పెడుతున్నాయని విమర్శించారు. అంతర్జాతీయ ప్రమాణాలుతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ తెచ్చామని భూపాలపల్లి ములుగు రెండు కళ్ల లాగ అభివృద్ధి చేస్తామన్నారు. భూపాలపల్లి నియోజక వర్గానికి కావాల్సిన నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.

తీన్మార్
తెలుగు దినపత్రిక

## కాంగ్రెస్ కోలుకొనేది ఎలా..

మహారాష్ట్ర ఎన్నికల చరిత్రలో తొలిసారిగా కాంగ్రెస్ పార్టీ కేవలం 16 సీట్లు మాత్రమే గెలుచుకుంది. ఘోర పరాజయం తర్వాత ఆ పార్టీ ఈవీఎంలపై ఆరోపణలు చేసింది. ఈవీఎంల డేటా వల్లే ఎన్నికల్లో ఓడిపోయామని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్ అన్నారు. జైరాం ప్రకటనతో పాటు మహారాష్ట్రలో కాంగ్రెస్ ఓటమికి కారణాలేవైనా కావొచ్చు కానీ.. ఆ ఓటమికి ప్రధానంగా ఐదుగురు నేతలే కారణమంటున్నారు పార్టీ వర్గాలు. లోక్‌సభలో అద్భుతమైన పనితీరు కనబరిచిన తర్వాత గెలుపు బాధ్యతను ఈ ఐదుగురు కాంగ్రెస్ నేతల భుజస్కందాలపై వేసుకున్నారు. అయితే దానిని విజయవంతం చేయడంలో ఈ నేతలు విఫలమయ్యారని చెబుతున్నారు.మొదటిగా వినిపిస్తున్న పేరు కేసీ వేణుగోపాల్. కేసీ వేణుగోపాల్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి. అధ్యక్షులు తర్వాత కాంగ్రెస్‌లో ఈ పదవి అత్యంత కీలకమైనదిగా పరిగణిస్తారు. హర్యానాలో ఓటమి తర్వాత కేసీ వేణుగోపాల్ స్వయంగా మహారాష్ట్రకు డిప్యుటేషన్‌పై వచ్చారు. అతను ఇక్కడ పెద్ద నాయకుల సైన్యాన్ని రంగంలోకి దించారు. కానీ అవన్నీ ఇక్కడ ఫలించలేదు. కూటమి పార్టీలతో సమన్వయం చేయాల్సిన బాధ్యత కేసీ వేణుగోపాల్‌దే. అయినా సీట్ల పంపకం నుంచి ఓటింగ్ వరకు కాంగ్రెస్‌లో సమన్వయం కొరవడింది. సీట్ల పంపకాల సమయంలో నానా పటోలే, సంజయ్ రౌత్ మధ్య పోరు చర్చనీయాంశమైంది.ఎన్నికల సందర్భంగా మాజీ హోం మంత్రి సుశీల్ కుమార్ షిండే షోలాపూర్ సౌత్ స్థానంలో శివసేన (యుబిటి) స్థానంలో స్వతంత్ర అభ్యర్థిగా బహిరంగంగా ప్రకటించుకున్నారు. ఈ డ్యామేజ్‌ను కేసీ వేణుగోపాల్ కంట్రోల్ చేయలేకపోయారు. అలాగే షిండేపై ఎలాంటి చర్య తీసుకోలేదన్న అపవాదు మూటకట్టుకున్నారు. సుశీల్ కుమార్ షిండే కుమార్తె ప్రణితి షిండే ప్రస్తుతం షోలాపూర్ స్థానం నుంచి కాంగ్రెస్ ఎంపీగా ఉన్నారు.అసెంబ్లీ ఎన్నికలకు ముందు కేరళకు చెందిన శక్తివంతమైన నేత రమేష్ చెన్నితాలను కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్‌గా నియమించింది. వ్యూహం సిద్ధం చేయడం, సమన్వయం చేయడం, క్యాడర్‌ను బలోపేతం చేయడం ఇన్‌ఛార్జ్‌ల పని. ఈ మూడు పనులను చెన్నితలా సరిగ్గా చేయలేకపోయారన్న వాదనలు వినిపిస్తున్నాయి. విదర్భ కాంగ్రెస్‌కు బలమైన కోటగా పరిగణిస్తారు. అక్కడ కూడా పార్టీ ఘోరంగా ఓడిపోయింది. ముంబై, ఉత్తర మహారాష్ట్రలో కూడా కాంగ్రెస్ వెనుకబడింది. ముంబైలో చెన్నితాల స్థిరంగా ఉన్నారు. కానీ సరైన ఇన్‌పుట్‌లను సమన్వయం చేయడంలో, సేకరించడంలో విఫలమయ్యారు.మహారాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు నానా పటోలే ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి కోసం ప్రధాన పోటీదారు.పటోల్ కూడా చాలాసార్లు ఈ విషయాన్ని బహిరంగంగా చెప్పారు. సీట్ల పంపకం, టిక్కెట్ల ఎంపికలో పటోలే మంచి పని చేసినా ఫలితాలు ఇవ్వడంలో పటోలే విఫలమయ్యారని తేలింది. పటోలే స్వస్థలమైన భండార్-గోడియాలో, కాంగ్రెస్ ఆరు అసెంబ్లీ స్థానాల్లో ఒకదానిని మాత్రమే గెలుచుకోగలిగింది. పటోలే తన సొంత నియోజకవర్గంలో 208 ఓట్లతో గెలుపొందారు. ఇదొక్కటే కాదు, పటోల్ కంచుకోట అయిన నాగ్‌పూర్‌లో కూడా కాంగ్రెస్ ఇరుక్కుపోయింది. ఇక్కడ 6 స్థానాలకు గానూ కాంగ్రెస్ కేవలం 2 మాత్రమే గెలుచుకుంది. నానా పటోలే మొత్తం ఎన్నికలలో సుమారు 55 ర్యాలీలలో ప్రసంగించారు, అయితే కాంగ్రెస్ పార్టీ ఒకటి రెండు సీట్లు మాత్రమే గెలుచుకోగలిగింది.మధుసూదన్ మిస్త్రీ మహారాష్ట్రలో టిక్కెట్ల పంపిణీ, స్క్రీనింగ్‌కు బాధ్యత వహించారు. మహారాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ 102 మంది అభ్యర్థులను నిలబెట్టగా, ఆ పార్టీకి చెందిన 86 మంది అభ్యర్థులు విజయం సాధించలేకపోయారు. పర్సంటేజీలో చూస్తే కాంగ్రెస్ అభ్యర్థులు 16 శాతం మాత్రమే గెలవగలరు. బాలాసాహెబ్ థోరట్, పృథ్వీరాజ్ చవాన్ వంటి కాంగ్రెస్ హేమా హేమీ నేతలు ఎన్నికల్లో ఓడిపోయారు.కొల్హాపూర్ నార్త్ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి ఎన్నికల మధ్య నామినేషన్ ఉపసంహరించుకున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో మధుసూదన్ మిస్త్రీ ఏ ప్రాతిపదికన అభ్యర్థులను ఎంపిక చేశారనే ప్రశ్న తలెత్తుతోంది. క్షేత్రస్థాయిలో రాజకీయ పరిస్థితి గురించి అతనికి తెలియదా? అన్న ప్రశ్న ఉత్పన్నమవుతోంది. మధుసూదన్ మిస్త్రీ గతంలో పలు రాష్ట్రాల్లో స్క్రీనింగ్ కమిటీలకు అధిపతిగా ఉన్నారు. అయితే ఆ రాష్ట్రాల్లోనూ ఆ పార్టీ ఘోర పరాజయాన్ని చవిచూసింది.సునీల్ కానుగోలు కాంగ్రెస్ ఎన్నికల వ్యూహకర్త. బీజేపీ వ్యూహాన్ని అర్థం చేసుకుని కాంగ్రెస్‌కు వ్యూహం సిద్ధం చేయడమే కానుగోలు బాధ్యత. మహారాష్ట్రలో బీజేపీ మైక్రో మేనేజ్‌మెంట్ వ్యూహాన్ని కానుగోలు బృందం అర్థం చేసుకోలేకపోయింది. ఈసారి మధ్యప్రదేశ్ తరహాలో మహారాష్ట్రలోనూ బీజేపీ మైక్రో మేనేజ్‌మెంట్ వ్యూహాన్ని సిద్ధం చేసింది. ఆ పార్టీ చేసిన ఈ వ్యూహం ఫలించి, ఇరుక్కుపోయిన సీట్లను కూడా బీజేపీ గెలుచుకుంది.హర్యానాలో ఓటమి తర్వాత సమీక్ష గురించి మాట్లాడిన కాంగ్రెస్, మహారాష్ట్రలో నెల రోజుల్లోనే కుప్పకూలింది. ఓటమిపై కాంగ్రెస్ హైకమాండ్‌పై కూడా ప్రశ్నలు తలెత్తుతున్నాయి. రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గే తొలుత ప్రచారానికి దూరంగా ఉన్నారు. చివరికి, పెద్ద నాయకులు ఖచ్చితంగా తమ బలాన్ని ప్రయోగించారు. కానీ ప్రయోజనం లేదు. కాంగ్రెస్ పెద్ద నాయకులు మహారాష్ట్ర ఎన్నికల్లో దూకుడుగా ప్రచారం చేయడం గానీ, వ్యూహాలు పన్నేందుకు మహారాష్ట్రలో ఉండడం గానీ కనిపించలేదు. దీనికి విరుద్ధంగా, అమిత్ షా స్వయంగా మహారాష్ట్రలో బిజెపి వైపు నుండి రాజకీయ చదరంగం ఆడారు. ఇలాంటి పరిస్థితుల్లో ఓటమి తర్వాత కాంగ్రెస్ హైకమాండ్‌పై కూడా ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

## నాణ్యతపై నిరంతర పర్యవేక్షణ

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాలు

జయశంకర్ భూపాలపల్లి జిల్లా, నవంబర్ 26 (తీన్మార్ న్యూస్): సంక్షేమ, అంగన్వాడీ, పాఠశాలల్లో బియ్యం, సరుకుల నాణ్యతను ఖచ్చితంగా పాటించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. మంగళవారం గణపురం మండల కేంద్రంలోని జడ్పిఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను భోజనం ఎలా ఉంటుంది, కూరలు బావుంటున్నాయా అడిగి తెలుసుకున్నారు. బియ్యం, సరకులు స్టోర్ ను పరిశీలించారు. బియ్యం కానీ సరుకులు కానీ బాగా లేకపోతే తక్షణమే మార్చాలని, తప్పనిసరి నాణ్యత పాటించాలని సూచించారు. ఆహార తనిఖీలు చేయాలని మండల ప్రత్యేక అధికారులను, తహసీల్దార్లును, ఎంపీడీవోలకు సూచించారు. సంక్షేమ వసతి గృహాలు, అంగన్వాడీ కేంద్రాలు, మధ్యాహ్న భోజన పథకాల్లో పిల్లలు, విద్యార్థులకు అందిస్తున్న ఆహారం శుభ్రత, పోషకాహార విలువలు కలిగి ఉండేలా చూడాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మెనూ పాటించాలని సూచించారు. అధికారుల పర్యవేక్షణలో ఏవైనా లోపాలు ఉంటే తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నాణ్యతా ప్రమాణాలను పాటించే విధంగా తనిఖీలు నిర్వహించి, నివేదికలు సమర్పించాలని కలెక్టర్ సూచించారు.



విద్యార్థుల, చిన్నారుల ఆరోగ్యం, శ్రేయస్సు చాలా ముఖ్యమని ప్రతి ఒక్కరూ ఈ నాణ్యతా ప్రమాణాలను పాటించాల్సిన అవసరం ఉందని ఆయన ఆదేశించారు. ఈ సందర్భంగా విద్యార్థులు జిల్లా కలెక్టర్ కు మొక్కను అందించి రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్ విజయలక్ష్మి మండల ప్రత్యేక అధికారి కుమారస్వామి, డిఆర్డీఓ నరేష్, తహసిల్దార్ సత్యనారాయణ స్వామి, ఎంపీడీవో భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

ఘనపూర్, నవంబర్ 26 (తీన్మార్ న్యూస్): జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మంగళవారం గణపురం తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. సర్వే ఆన్లైన్ ప్రక్రియ, ధరణి పెండింగ్ దరఖాస్తులు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, డేటా ఎంట్రీ సమయంలో తప్పులకు తావు లేకుండా జాగ్రత్తలు పాటించాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. ప్రతి దరఖాస్తు వివరాలు ఖచ్చితంగా మరియు తప్పులు లేకుండా నమోదు చేయాలని స్పష్టం చేశారు. పెండింగ్ దరఖాస్తులని త్వరితగతిన పూర్తి చేయడానికి డేటా ఎంట్రీలో వేగాన్ని పెంచాలన్నారు. సాంకేతిక సమస్యలు ఎదురైతే వెంటనే పై అధికారులకు సమాచారం అందించాలని ఆదేశించారు. సర్వే డేటా పూర్తి క్రమబద్ధంగా నమోదు చేయాలని పేర్కొన్నారు. సర్వే పై సిబ్బందికి మార్గదర్శకాలను అందించారు. పెండింగ్ దరఖాస్తులను వేగంగా పూర్తి చేయడంలో జాప్యం అనుమతించబోమని ఆయన హెచ్చరించారు. ఈ



కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, విజయలక్ష్మి, తహసీల్దార్ సత్యనారాయణ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ ఆసుపత్రుల్లో జిల్లా వైద్యాధికారి తనిఖీలు



మహబూబాబాద్ జిల్లా, నవంబర్ 26 (తీన్మార్ న్యూస్): మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జి. మురళిధర్ ఆధ్వర్యంలో తొర్రూర్ పట్టణంలోని ప్రైవేట్ ఆసుపత్రులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హాస్పిటల్ మేనేజ్మెంట్ వారు అంధించే సేవలకు తీసుకునే రుసుములకు సంబంధించిన దరల పట్టికను అందరికీ కనిపించే విదంగా ప్రదర్శించాలని, పనిచేయు సిబ్బంది యొక్క వివరాలను మరియు వారి యొక్క అర్హత సర్టిఫికెట్స్ ను ఆసుపత్రులలో వుంచాలని, ఒకవేళ సిబ్బందిని గాని డాక్టర్ లను



కానీ మార్చినట్టు ఐతే, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయమునకు అట్టి వివరములు ముందు గానే తెలియ పరచాలని, బయోమెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారు ఇచ్చిన సర్టిఫికెట్స్ ను రెన్యూవల్ చేయించుకోవాలని ఆయన పేర్కొన్నారు.తెలంగాణ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ ననుసరించి నడిపిస్తున్న సర్టిఫికెట్ గడువు తీరినా రెన్యూవల్ చేయించని విజయలక్ష్మి క్లినిక్ అండ్ డయాగ్నాస్టిక్స్ సెంటర్ కు నోటీస్ లు జారీచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మాస్ మీడియా అధికారి, కొప్పు ప్రసాద్, డిప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్ వనాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలు పిల్లలకు మనోవికాస కేంద్రాలు కావాలి

### - తల్లితండ్రులు పిల్లలను అంగన్వాడీల్లో చేర్పించాలి
### - రాష్ట్ర శాఖల మంత్రి దనసరి అనసూయ (సీతక్క)

గోవిందరావు పేట, నవంబర్ 26 (తీన్మార్ న్యూస్): అంగన్వాడీ కేంద్రాలు పిల్లలకు మనోవికాస కేంద్రాలు కావాలనీ, తల్లితండ్రులు తమ పిల్లలను అంగన్వాడీ కేంద్రాలలో చేర్పించాలనీ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలిపారు. మంగళవారం గోవిందరావుపేట మండలం చల్వాయి గ్రామంలో 12 లక్షల అంచనా వ్యయం తో నూతన అంగన్వాడీ- 4వ భవనానికి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్ తో కలసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలు 03-06 సంవత్సరాల పిల్లల కు మనో వికాస కేంద్రాలని అన్నారు. ఈ ప్రాంతంలోని పిల్లల పూర్వ ప్రాథమిక విద్యా వ్యవస్థకు ఈ శాశ్వత భవనాల నిర్మాణం ఓ మైలురాయిగా నిలిచింది పోతుందని అన్నారు. ఇది ఒక భవన నిర్మాణం మాత్రమే కాదని దేశ పురోగతిని మార్చే భవిష్యత్తు పౌరులను తయారు చేసే కార్మాగారమని అన్నారు. మన ములుగు జిల్లాలో మొదటి దశలో 2 కోట్ల 16 లక్షల నిధులతో 18 నూతన అంగన్వాడీ భవనాలను నిర్మించబోవుచున్నామని అలాగే అంగన్వాడీ కేంద్రాల్లో త్రాగునీరు, మరుగుదొడ్లు వంటి వివిధ మౌలిక వసతుల 91 లక్షల 72 వేల రూపాయల బడ్జెట్ మంజూరీ చేయడం జరిగిందని దీంతో మొత్తం 3కోట్ల 7 లక్షల 72 వేల రూపాయలు



జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాల నిర్మాణం మరియు అభివృద్ధి కొరకు మంజూరీ చేయడం జరిగిందని అన్నారు. బాల్యం అంటేనే ఎలాంటి ఒత్తిడులు లేని జీవితం అని, ఆట పాటలతో ఆనందంగా కొనసాగే బాల్యంలో పిల్లలకు మన అంగన్వాడీ కేంద్రాల్లో ఆటపాటలతో కూడిన పూర్వ ప్రాథమిక విద్యను అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కొత్త భవనం పూర్తయిన తర్వాత, పిల్లలకు భద్రత, రక్షణ లభిస్తుందని, చక్కని పోషక ఆహారం అందించడం ద్వారా శక్తివంతమైన రేపటి సమాజాన్ని ఈ అంగన్వాడీ కేంద్రాల్లో రూపుదిద్దడం జరుగుతుందని అన్నారు. విద్య, వైద్యం అత్యంత ఖరీదైన ఈ రోజుల్లో పిల్లలకు నాణ్యమైన చక్కని పౌష్టికాహారం, క్రమశిక్షణా పూర్వకమైన ఆట పాటలతో కూడిన విద్యను కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా అందించడం జరుగుతుందని, తల్లితండ్రులు ప్రభుత్వ అంగన్వాడీ కేంద్రాల్లో తమ పిల్లలను చేర్పించాలని మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ మహేందర్ జీ, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, జిల్లా సంక్షేమ అధికారిణి కూచన శిరీష స్థానిక ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికార యంత్రాంగం, ఐసీడీఎస్ సూపర్వైజర్లు, సఖి, డీసీపీయు సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కోర్టులో ఘనంగా జరిగిన రాజ్యాంగ దినోత్సవం





జయశంకర్ భూపాలపల్లి జిల్లా, నవంబర్ 26 (తీన్మార్ న్యూస్): భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం జిల్లా కోర్టు ప్రాంగణంలో సమావేశం జరిగింది. రాష్ట్ర హై కోర్టు వారి ఆదేశాలను అనుసరించి రాజ్యాంగ ఉపోద్ఘాతం పఠనం చేసారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా జిల్లా సీనియర్ సివిల్ జడ్జి కే. జయరాం రెడ్డి, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్. రామచంద్రా రావు గారు, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జి. అఖిల హాజరయ్యారు. పరిపాలనాధికారి అనితావని, అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బల్ల మహేందర్, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ శ్రీమతి కంప అక్షయ, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ ఇందరపు శివకుమార్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ జి. ప్రియాంక, అన్ని కోర్టుల సిబ్బంది పాల్గొన్నారు.

## ఈ తీర్పు ఎన్నికల ప్రక్రియ పారదర్శకతకు రుజువు

### - జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా, నవంబర్ 26 (తీన్మార్ న్యూస్): ఈవీఎంలపై ప్రజా శాంతి పార్టీ అధ్యక్షుడు కె. ఏ.పాల్ దాఖలు చేసిన ప్రజాహిత వ్యాజ్యాన్ని సుప్రీంకోర్టు ధర్మాసనం కొట్టి వేసింది. జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ పి.బి. వరాల్ లతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌ను పరిశీలించి, ఈవీఎంల ట్యాంపరింగ్‌కు సంబంధించిన వాదనలను తిరస్కరించింది. ఎన్నికల్లో ఓడిపోయినప్పుడు మాత్రమే ఈవీఎంల విశ్వసనీయతను ప్రశ్నించడం తగదని స్పష్టం చేసింది. ఎన్నికల్లో గెలిచినప్పుడు ఈవీఎంల ట్యాంపరింగ్ గురించి ఎవరూ అనుమానం వ్యక్తం చేయరు. కానీ ఓటమి జరిగినప్పుడు మాత్రమే ట్యాంపరింగ్ జరిగిందని అనడం సరైన దృష్టికోణం కాదు. అని ధర్మాసనం వ్యాఖ్యానించింది: ఈ తీర్పు ఈవీఎంల విశ్వసనీయతకు మద్దతుగా, ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా జరగుతుందనడానికి రుజువుగా నిలుస్తుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ తెలిపారు ఓటర్లందరూ ఎన్నికల ప్రక్రియ, భారత ఎన్నికల సంఘం పై నమ్మకం కలిగి, ప్రజాస్వామ్య ప్రాతిపదికగా నిర్వహించే ఎన్నికల్లో చురుకుగా పాల్గొనాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కోరారు.

## శివకుమార్ కు ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టరేట్



హన్మకొండ, నవంబర్ 26 (తీన్మార్ న్యూస్): హన్మకొండ జిల్లా, హసన్ పర్తి మండలం సిర్సాపురం గ్రామానికి చెందిన బోళ్ళపెల్లి శివకుమార్ ఉస్మానియా యూనివర్సిటి చరిత్ర విభాగంలో డాక్టరేట్ ప్రకటించిన్నట్లు బోళ్ళపెల్లి శివకుమార్ తెలిపారు. ఆర్ట్స్, సైన్స్ కాలేజ్ ప్రొఫెసర్ డా. పి.రమేష్ పర్యవేక్షణలో అగ్రికల్చల్ ఇరిగేషన్ మరియు అగ్రిబేసిక్ ఇండస్ట్రీస్ ఇన్ హైదరాబాద్ స్టేట్ 1853 - 1948 ఏడీ స్టడీ అనే అంశంపై పరిశోధనలు జరిపి నివేదిక సమర్పించినందుకు ఉస్మానియా యూనివర్సిటి పీహెచ్డీ పట్టాను ప్రకటించారు. ఈ సందర్భంగా పలువురు బోళ్ళపెల్లి శివకుమార్ ను అభినందించారు.

## అద్దె కట్టలేదని ఎంపీడీవో ఆఫీస్ కి తాళం



అమరచింత, నవంబర్ 26 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలోని ఎంపీడీవో ఆఫీస్కు ఐదు నెలల అదే కట్టడం లేదని మంగళవారం రోజు ఇంటి యజమాని సురేందర్ ఆఫీస్ కి తాళం వేశారు. ఇంటి యజమాని కార్యాలయానికి తాళం వేయడంతో కార్యాలయ సిబ్బంది బయట వేచి ఉండాల్సి వచ్చింది సురేందర్ కొరకు అధికారులు వెదకగా ఆయన అందుబాటులో లేకపోవడంతో అధికారులు పోలీసులను ఆశ్రయించినట్లు తెలిపారు.

# జీపీ భవనంకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే రేవూరి



పరకాల, నవంబర్ 26 (తీన్మార్ న్యూస్): ప్రజా పాలన – ప్రజా విజయోత్సవాలలో భాగంగా మంగళవారం పరకాల మండల కేంద్రంలోని లక్ష్మీపురం గ్రామంలో 20 లక్షల రూపాయలతో ఈజీఎస్ నిధులతో మంజూరైన గ్రామపంచాయతీ భవనమునకు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ప్రజలకి భారత రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మన రాజ్యాంగాన్ని బైబిల్ ఖురాన్ భగవద్గీతతో గుర్తించడం జరుగుతుందన్నారు. అనంతరం గ్రామంలోని పారిశుద్ధ కార్మికులకు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వివక్షత లేకుండా ప్రతి గ్రామానికి అవసరాన్ని బట్టి న్యాయం చేయడం జరుగుతుందన్నారు. ప్రాధాన్యత క్రమంలో ఆరు గ్యారెంటీ హామీలను అమలు చేయడం జరుగుతుందన్నారు. త్వరలో గ్రామసభలు నిర్వహించి అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యేలా కృషి చేస్తానని తెలిపారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేస్తుందని తెలిపారు. ఎన్ ఆర్ ఈ జి ఎస్ లో భాగంగా మండలానికి 1కోటి 90 లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని ఎన్నికల ముందు హడావుడి చేసి ప్రజలను మోసం చేసిందన్నారు. టిఆర్ఎస్ నాయకులు చేస్తున్న అబద్ధపు తప్పుడు ప్రచారాలను తిప్పి కొట్టాలని కాంగ్రెస్ నాయకులకు పిలుపునిచ్చారు.

# భారత రాజ్యాంగాన్ని రక్షించు కుందాం

**డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తిరుపతి**




దామెర, నవంబర్ 26 (తీన్మార్ న్యూస్): భారత రాజ్యాంగం 75 ఏండ్ల దినోత్సవం సందర్భంగా భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) ఆధ్వర్యంలో దామెర మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర భారత రాజ్యాంగ పీఠిక ను చదువుతూ ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడారు. ప్రజలకు స్వేచ్ఛ, సమానత్వం అందిస్తూ రూపొందించిన రాజ్యాంగాన్ని దేశ పౌరులందరూ గౌరవించాలని, పౌరులకు ప్రాథమిక హక్కులు కల్పిస్తూ సమాజంలో అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం రిజర్వేషన్లను పొందపరుస్తూ, వెనుక బడిన వర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ ఎంతగానో కృషి చేశారని, కానీ నేటి పాలకులు రాజ్యాంగంలో పొందపరిచిన హక్కులను అణిచివేసే ప్రయత్నం చేస్తున్నారని, రిజర్వేషన్లను తొలగించే కుట్ర చేస్తున్నారని, భారత రాజ్యాంగాన్ని రక్షించుకుంటేనే దేశంలో అణగారిన వర్గాల అభివృద్ధి జరుగుతుందని , భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవలసిన బాధ్యత అందరి మీద ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఓర్సు చిరంజీవి, నాయకులు బండి రాజకుమార్, నక్క దీక్షిత్, సాధం సాయి కృష్ణ, దుస్స వరుణ్ శివకుమార్, ఇమ్మడి రాజు లు పాల్గొన్నారు.

# గుడుంబా విక్రయదారుడి పై పీడీ యాక్ట్




పరకాల, నవంబర్ 26 (తీన్మార్ న్యూస్): పరకాల ఎక్సయిస్ స్టేషన్ పరిధిలోని గీసుకొండ మండలం మొగిలిచర్ల గ్రామానికి చెందిన దారావత్ ధన్ సింగ్ s/o మాన్య వయస్సు 50 సం. అనే వ్యక్తి ని పీడీ యాక్ట్ క్రింద అరెస్ట్ చేసి వరంగల్ కలెక్టర్ ఆదేశాల మేరకు అతడిని చర్లపల్లి సెంట్రల్ జైలు నందు అప్పగించడం జరిగింది. మొగిలి చర్ల గ్రామానికి చెందిన దారావత్ ధన్ సింగ్ అనే వ్యక్తి పై ఇప్పటి వరకు 6 కేసులు అతడి బార్య పై 4 కేసులు గుడుంబా అమ్ముతున్నందుకు నమోదైనప్పటికి ఇంకా గుడుంబా వ్యాపారం చేస్తూ ఎంతోమంది జీవితాలు నాశనం అయ్యేందుకు కారణం అవుతున్నందున వరంగల్ ఎక్సయిస్ డిప్యూటీ కమీషనర్ అంజన్ రావు, జిల్లా ఎక్సయిస్ అధికారి అరుణ్ కుమార్ ల ఆదేశాల మేరకు సదరు వ్యక్తి పై పీడీ యాక్ట్ నమోదు చేయడం జరిగింది. గుడుంబాను నిర్మూలించడంలో భాగంగా పెద్దఎత్తున గుడుంబా తయారీ, రవాణా, అమ్మకాలు చేస్తున్న వ్యక్తులు గుడుంబా వ్యాపారం మానుకోనట్లయితే వారందరి పై కూడా పీడీ యాక్ట్ నమోదు చేయడం జరుగుతుంది. కాగా ఈ కార్యక్రమంలో మురళీధర్ అసిస్టెంట్ సూపరింటెండెంట్, తాతాజీ సీఐ, జ్యోతి ఎస్ఐ, సత్తయ్య, కాన్స్టేబుల్, అఖిల్, కాన్స్టేబుల్, విజయకుమార్, కాన్స్టేబుల్ లు ఇందులో పాల్గొన్నవారు.

# ఎన్హెచ్ఆర్సి మండల అధ్యక్షులుగా వీరమల్ల రామస్వామి

**– పట్టణ అధ్యక్షురాలుగా ఉప్పుల కోమల నియామకం**

**– నియామకాలు అందించిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య**



ములుగు, నవంబర్ 26 (తీన్మార్ న్యూస్): జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) ములుగు మండల అధ్యక్షులుగా ఇంచర్ల గ్రామానికి చెందిన సామాజిక ఉద్యమకారులు వీరమల్ల రామస్వామి, ములుగు పట్టణ అధ్యక్షులుగా ఉప్పుల కోమలను నియమించినట్లు జిల్లా ఎన్నికల ఇన్చార్జి కోడిపాక రవి తెలిపారు. ఈ మేరకు ఎన్ హెచ్ ఆర్ సి జిల్లా కార్యాలయంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో వారికి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య, ములుగు జిల్లా అధ్యక్షులు పెట్టేం రాజు నియామక ఉత్తర్వులు అందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య సార్ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ పేద ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా, అవినీతి, అక్రమాలకు తావులేని సమాజం కోసం కృషి చేయాలని వారికి సూచించారు. రాష్ట్ర, జిల్లా కమిటీల ఆదేశాల మేరకు పనిచేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా నూతనంగా నియామకమైన ములుగు మండల అధ్యక్షులు వీరమల్ల రామస్వామి మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో ఇచ్చిన ఈ పదవిని నీతి, నిజాయితీతో నిర్వర్తిస్తానని స్పష్టం చేశారు. బలమైన లీగల్ ప్రొసీజర్ తో, ప్రోటోకాల్ సిస్టంతో ఏర్పాటైన ఎన్ హెచ్ ఆర్ సి సంస్థ బలోపేతం కోసం కృషి చేస్తానని అన్నారు. తమకు ఈ పదవులు అందించిన రాష్ట్ర, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు బలుగూరి సంజీవయ్య, కూరాకుల బాలకృష్ణ, ఓంకారం సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ పారిశుద్ధ కార్మికులు యొక్క నిజాయితీ




ఆత్మకూర్, నవంబర్ 26 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం గుంటీపల్లి గ్రామానికి చెందిన సహదేవుడు ఆత్మకూరు డిగ్రీ కాలేజ్ లో లెక్చరర్ గా పనిచేస్తున్నరు. ఇతను గత వారం రోజుల క్రితం తన యొక్క సెల్ ఫోన్ ని ఆత్మకూరు గాంధీ చౌరస్తా దగ్గరలోని ఒక హొటల్ దగ్గర పొరపాటున మర్చిపోవడం జరిగింది. ఇట్టి సెల్ ఫోను వారం రోజుల క్రితం ఆత్మకూరు మున్సిపాలిటీలో పనిచేస్తున్నటువంటి పారిశుద్ధ కార్మికులు అయినా ఆత్మకూరు గ్రామానికి చెందిన ఎనుముల రేణుక మరియు బోరెల్లి కమలమ్మ కు వారు ఉదయం పని చేస్తున్నప్పుడు దొరకగా వెంటనే వారు మున్సిపల్ అధికారుల దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లి ఈరోజు స్థానిక పోలీస్ స్టేషన్లో ఆత్మకూరు ఎస్సై నరేందర్ సమక్షంలో బాధితుడు అయిన సహదేవుడు కి వారి చేతుల మీదుగా ఫోన్ అందజేయడం జరిగింది. మున్సిపాలిటీలో పనిచేస్తున్నటువంటి పారిశుద్ధ కార్మికులైన ఇద్దరు మహిళల యొక్క నిజాయితీ నీ ఈ సందర్భంగా ఆత్మకూరు మున్సిపాలిటీ అధికారులు మరియు సిబ్బంది అదేవిధంగా ఆత్మకూరు పోలీసులు, గ్రామ ప్రజలు అభినందించడం జరిగింది.

# పిడి చట్టం కింద నాటు సారా నేరస్తుల నిర్బంధం




వరంగల్ జిల్లా, నవంబర్ 26 (తీన్మార్ న్యూస్): ఎక్సైజ్ డైరెక్టర్ కమలహాసన్ రెడ్డి ఆదేశాల మేరకు ఉమ్మడి వరంగల్ జిల్లాలో నాటు సారా నిర్మూలించడం కొరకు ప విస్తృతమైన దాడులు చేయడం జరుగుతుంది. అయినప్పటికిని కొందరు వ్యక్తులు తమ ప్రవర్తన మార్చుకోకుండా మళ్లీ మళ్లీ నాటు సారా తయారీ, రవాణా, అమ్మకాలకు పాల్పడుతు ఉన్నారు. వరంగల్ జిల్లా పరకాల ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని గీసుకొండ మండలం మొగిలిచర్ల గ్రామానికి చెందిన ధరావత్ ధన్ సింగ్ మరియు నర్సంపేట ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని నెక్కొండ మండలం చెరువు ముందరి తండాకు చెందిన బానోతు సరియ అనే వ్యక్తులు తరచుగా నాటు సారా తయారీ, రవాణా, అమ్మకం చేస్తూ పట్టుబడినారు ఇలాంటి వ్యక్తులు తమ ప్రవర్తనను మార్చు కోవడం లేనందున వీరిపై నమోదైన కేసుల వివరాలతో వరంగల్ రూరల్ జిల్లా ఎక్సైజ్ అధికారి అరుణ్ కుమార్ జిల్లా కలెక్టర్ కి నివేదిక సమర్పించగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఇద్దరు నేరస్తులపై పిడి చట్టం ప్రయోగించి వారిని చర్లపల్లి సెంట్రల్ జైలులో నిర్బంధించడం జరిగింది. ఈ పి డి చట్టం కింద నిందితులను నిర్బంధించడానికి కృషిచేసిన జిల్లా ఎక్సైజ్ అధికారి అరుణ్ కుమార్, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపర్డెంట్ మురళీధర్ మరియు పరకాల సిఐ తాతాజీ, నర్సంపేట ఎక్సైజ్ సీఐ నరేష్ రెడ్డి మరియు స్టేషన్ల ఎస్సైలు మరియు సిబ్బందిని ఉమ్మడి జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ అంజన్ రావు అభినందించడం జరిగింది.

**నాటు సారా నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు**

వరంగల్ ఉమ్మడి జిల్లా పరిధిలో ఎవరైనా వ్యక్తులు అక్రమంగా నాటుసారా తయారు చేయడం రవాణా చేయడం అమ్మడం నాటు సారా తయారీకి కావలసిన ముడి పదార్థాలను అమ్మడం చేసినట్లయితే వారిపై కేసులు నమోదు చేసి బైండోవర్లు చేయడం జరుగుతుంది బైండోవర్లు ఉల్లంఘించిన వ్యక్తులను చట్టం ప్రకారం శిక్షించడం, అయినప్పటికిని మారకుండా తిరిగి నేరాలకు పాల్పడితే పిడి చట్టం ప్రయోగించడం జరుగుతుంది. కాబట్టి ఈ నేరాలలో ఉన్నటువంటి వ్యక్తులు తక్షణం నాటు సారా యొక్క నేరాలను విడిచిపెట్టమని హెచ్చరించడం జరుగుతుంది.

# రాజ్యాంగ స్ఫూర్తిని విద్యార్థులు పెంపొందించుకోవాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద**

**కేంద్ర సమాచార శాఖ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకల**




వరంగల్ జిల్లా, నవంబర్ 26 (తీన్మార్ న్యూస్): భావిభారత పౌరులైన విద్యార్థులు రాజ్యాంగ స్ఫూర్తిని తెలుసుకోవడంతో పాటుగా పాటిస్తూ ముందుకు సాగాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా సూచించారు. రాజ్యాంగం ఆమోదింపబడి 75 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా వేడుకలు నిర్వహించడం వల్ల విద్యార్థుల్లో ఈ స్ఫూర్తి పెరుగుతుందని ఆమె కొనియాడారు. కేంద్ర సమాచార ప్రసారమంత్రిత్వ శాఖ సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ శ్రీధర్ సూరునేని ఆధ్వర్యంలోని ఏవీవీ డిగ్రీ కళాశాలలో నేడు ఏర్పాటు చేసిన రాజ్యాంగ దినోత్సవ ఛాయా చిత్ర ప్రదర్శనకు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. వ్యాస రచన, వక్తృత్వ వికాస సహా వివిధ పోటీల విజేతలకు బహుమతుల ప్రదానం చేసిన అనంతరం సభను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ ప్రసంగించారు. ప్రపంచంలో అతిపెద్ద రాజ్యాంగం భారత ప్రత్యేకత అని పేర్కొన్న కలెక్టర్ రాజ్యాంగ స్ఫూర్తిని విద్యార్థులు పాటించడమే కాకుండా ఇతరులు నిర్వర్తించేలా సైతం చేయాలని కోరారు. భిన్నత్వంలో ఏకత్వం అనేది భారతదేశం ప్రత్యేకత అని పేర్కొంటూ మన దేశ రాజ్యాంగం ప్రపంచంలో అనేక దేశాలు ఎదుర్కొంటున్న సమస్యలను దూరంగా ఉంచడంలో రాజ్యాంగం కీలక పాత్ర పోషించిందని అన్నారు. విద్యార్థులు రాజ్యాంగానికి సంబంధించిన ప్రాథమిక సూత్రాలు, ఆదేశిక సూత్రాలు హక్కులు విధుల గురించి చదవడంతో పాటుగా ఆచరించడంపై సైతం దృష్టి సారించాలని సూచించారు. పౌరులుగా రాజ్యాంగ పరిమితులకు లోబడి ప్రశ్నించే అవకాశం ఈమేరకు ముందుండాలని తెలిపారు. ఇలాంటి ఫోటో ఎగ్జిబిషన్లు విద్యార్థులలో రాజ్యాంగం పట్ల మరింత గౌరవభావం పెంపొందించేందుకు దోహదపడ్డారని పేర్కొన్నారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఫోటో బూత్ వద్ద విద్యార్థులతో కలిసి జిల్లా కలెక్టర్ ఫోటోలు దిగి వారిలో ఉత్సాహం నింపారు. కార్యక్రమ నిర్వాహకులైన కేంద్ర సమాచార ప్రసారమంత్రిత్వ శాఖ ఫీల్డ్ పబ్లిసిటీ అధికారి శ్రీధర్ సూరునేని మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఆమోదించి 75 సంవత్సరాలు అవడాన్ని పురస్కరించుకొని కేంద్ర ప్రభుత్వం ఏడాది పాటు వేడుకలు నిర్వహిస్తున్నదని తెలియజేశారు. 1949, నవంబర్ 26న భారత రాజ్యాంగాన్ని ఆమోదించారని పేర్కొంటూ, రాజ్యాంగ రచనలో డా. బీఆర్ అంబేద్కర్ ప్రధాన భూమిక పోషించారన్నారు. రాజ్యాంగ పీఠిక ద్వారా రాజ్యాంగ స్ఫూర్తిని మనమందరం తెలుసుకోవచ్చునని వివరించారు. రెండు రోజుల పాటూ కొనసాగే ఈ ఎగ్జిబిషన్ను వీక్షించాలని ఆయన కోరారు. ఏవీవీ కళాశాల ప్రిన్సిపల్ భుజేందర్ రెడ్డి మాట్లాడుతూ 75 ఏళ్ల గణతంత్రంలో 106 సార్లు రాజ్యాంగ సవరణలు జరిగాయని పేర్కొన్నారు. రాజ్యం పదిలంగా ఉంది అంటే అందుకు కారణం సామాన్య జనం అని అన్నారు. ఈ సందర్భంగా కేంద్ర సమాచార ప్రసారమంత్రిత్వ శాఖ ఫీల్డ్ పబ్లిసిటీ అధికారి శ్రీధర్ సూరునేని ఆధ్వర్యంలో రాజ్యాంగ పీఠికచే భారీ ర్యాలీ నిర్వహించారు. దీంతో పాటుగా వేదికపై రాజ్యాంగ పీఠిక ప్రత్యేకంగా ప్రదర్శింపచేశారు. కార్యక్రమంలో భాగంగా రాజ్యాంగ పీఠికలోని అంశాలతో హాజరైన వారిచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ నిర్వాహకులనై కేంద్ర సమాచార ప్రసారమంత్రిత్వ శాఖ అధికారి శ్రీధర్ సూరునేని, డీపీఆర్ఓ ఆయుబ్ అలీ, ఎంఈఓ అశోక్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ శ్రీనివాస్, వివిధ కాలేజీల బోధన సిబ్బంది, పెద్ద ఎత్తున విద్యార్థులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు సజావుగా సాగుతుంది

**జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య**



హనుమకొండ జిల్లా, నవంబర్ 26 (తీన్మార్ న్యూస్): జిల్లాలో ధాన్యం కొనుగోలు సజావుగా సాగుతుందని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తపల్లి పరిధిలోని ముల్కనూరు సహకార గ్రామీణ పరపతి, మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద ఉన్న ధాన్యాన్ని కలెక్టర్ పరిశీలించి ధాన్యానికి సంబంధించిన వివరాలను వ్యవసాయ అధికారులను, ఇప్పటివరకు ధాన్యం కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యం వివరాలను నిర్వాహకులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రానికి ఎంత ధాన్యం వస్తుందని వివరాలను వ్యవసాయ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ ధాన్యం విక్రయించిన రైతుల వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలని నిర్వాహకులకు సూచించారు. ధాన్యం కొనుగోలు లో ఎలాంటి ఇబ్బందులు లేవని పేర్కొన్నారు. 40కి పైగా మిల్లులకు ధాన్యాన్ని తరలిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి కొమరయ్య, పౌరసరఫరాల శాఖ మేనేజర్ మహేందర్, ఏడిఏ లక్ష్మీనారాయణ, ఏవో పద్మ, తహసిల్దార్ ప్రవీణ్ కుమార్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో ఆగని ఫుడ్ పాయిజన్

**విద్యార్థులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే**



మక్తల్, నవంబర్ 26 (తీన్మార్ న్యూస్): మక్తల్ నియోజకవర్గ పరిధిలోని మాగనూరు జిల్లా పరిషత్ పాఠశాలలో మళ్లీ మధ్యాహ్నం భోజనం చేసిన 30 మంది పిల్లలకు ఫుడ్ పాయిజన్ అయింది.. వారిని హుటాహుటిన మక్తల్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి మక్తల్ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి విద్యార్థులను పరామర్శించారు. ప్రభుత్వం వారం రోజుల క్రితం ఇదే పాఠశాలలో ఫుడ్ పాయిజన్ జరిగిన అదే నిర్లక్ష్యం వహించడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు దగ్గరుండి వంటలు వండిస్తున్న పిల్లలకు ఫుడ్ పాయిజన్ ఎలా అవుతుందని నిర్లక్ష్యం వల్లే జరుగుతుందని పాఠశాలలకు వెళ్లాలంటే భయపడుతున్నారని ఆగ్రహం చెందారు. ప్రభుత్వం మధ్యాహ్న భోజన ఏజెన్సీలకు బిల్లులు ఇవ్వకపోవడం నాణ్యమైన బియ్యాన్ని సరఫరా చేయకపోవడం టీచర్లకు అధికారులకు మధ్య సమన్వయం లోపించడంతో విద్యార్థులు నలిగిపోతున్నారని ఆరోపించారు. తాము పిల్లలకు మంచి భోజనం వండి పెడితే రాజకీయం చేశారని అంటగట్టిన కాంగ్రెస్ నేతలు ఇప్పుడు ఎక్కడున్నారని ప్రశ్నించారు.

# సర్వే వివరాలను పక్కాగా నమోదు చేయాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య



హనుమకొండ జిల్లా, నవంబర్ 26 (తీన్మార్ న్యూస్): సామాజిక ఆర్థిక విద్యా ఉపాధి రాజకీయ కుల సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ) లో పేర్కొన్న అన్ని వివరాలను ఎన్యుమరేటర్ సమక్షంలో డేటా ఎంట్రీ ఆపరేటర్లు జాగ్రత్తగా నమోదు చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల తహసిల్దార్ కార్యాలయంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాల ను ఎన్యుమరేటర్ల సమక్షంలో డేటా ఎంట్రీ ఆపరేటర్లు ఆన్లైన్ చేస్తుండగా కలెక్టర్ పరిశీలించారు. సర్వే వివరాల నమోదు ప్రక్రియను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఎంతమంది డేటా ఎంట్రీ ఆపరేటర్లు సర్వే వివరాలను నమోదు చేస్తున్నారని, ఇప్పుడు వరకు ఎన్ని పూర్తి చేశారని కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాలను ఆన్లైన్లో డేటా ఎంట్రీ ఆపరేటర్లు నమోదు చేస్తుండగా కలెక్టర్ పరిశీలించారు. అనంతరం కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ సర్వే వివరాలను నమోదు చేసేటప్పుడు ఎలాంటి తప్పులు చోటు చేసుకోకుండా పకడ్బందీగా డేటా ఎంట్రీ ఆపరేటర్లు నమోదు చేయాలన్నారు. ఇచ్చిన సర్వే వివరాలతో కూడిన పత్రాలు, ఆన్లైన్లో నమోదు చేసిన వాటి సంఖ్యను సరిచూసుకోవాలన్నారు. ఈ సందర్భంగా స్థానిక తహసిల్దార్ ప్రవీణ్ కుమార్, ఎంపీడీవో వీరేశం, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ జిల్లా, నవంబర్ 26 (తీన్మార్ న్యూస్): ప్రపంచ మేధావి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అత్యంత విశిష్ట స్థానం కలిగి ఉందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. మంగళవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో దళిత బహుజన విలేకరుల ఆధ్వర్యంలో భారత రాజ్యాంగం 75వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పాల్గొని, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి, రాజ్యాంగం పుస్తకానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశంలో ఉన్న ప్రతి పౌరుడికి ఒకే విధమైన భావ ప్రకటన స్వేచ్ఛ ఆర్టికల్ 19 (1) ఏను పొందుపరిచి సమానత్వం చాటారని కొనియాడారు. దేశంలో సమసమాజ స్థాపన కోసం అంబేద్కర్ నిరంతరం కృషి చేశారని పేర్కొన్నారు. కుల వివక్ష, అంటరానితనం నిర్మూలనతో పాటు లింగ సమానత్వం కోసం అనేక చట్టాల్ని రూపొందించినట్లు వెల్లడించారు. ఇంత గొప్ప విశిష్టత కలిగిన రాజ్యాంగాన్ని ప్రతి పౌరుడు గౌరవించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో మన్సూరి, డిపిఆర్ఓ పల్లవి,అదనపు పౌర సంబంధాల అధికారి శ్రీనివాసరావు, సీనియర్ జర్నలిస్టులు ఎండబట్ల భాస్కర్, కాసాని ఉపేందర్, కన్నారపు శివశంకర్, తిప్పారపు ఉపేందర్, మాచర్ల ఆశీశ్, బొమ్మ గాని శ్రీకాంత్, సుధాకర్, మణి, జలగం రాము, ఎస్ఎఫ్ఐ ధర్మభిక్షం, జిశ్వంత్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

### ప్రతిజ్ఞ చేయించిన కలెక్టర్ జితేష్ వి.పాటిల్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, నవంబర్ 26 (తీన్మార్ న్యూస్): భారత రాజ్యాంగ దినోత్సవాన్ని మంగళవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబెద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కలెక్టరేట్ ఉద్యోగులు, సిబ్బందితో రాజ్యాంగ ప్రతిజ్ఞ చేశారు. ఈ మేరకు కలెక్టర్ జితేష్ పాటిల్ మాట్లాడుతూ జిల్లా ప్రజలకు 75వ రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. రాజ్యాంగం ద్వారానే నేడు అందరూ ఫలాలను అందుకుంటున్నారని పేర్కొన్నారు. సమ సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. భారతదేశంలో ఎలాంటి వివక్షకు తావులేకుండా అందరికీ అన్ని రంగాల్లో సమాన అవకాశాలు



వస్తున్నాయంటే అది రాజ్యాంగం కల్పించిన గొప్పతనమేనని అన్నారు. ఈ ప్రపంచంలో పలు దేశాలు తమ రాజ్యాంగానికి తగ్గట్లు నడుస్తున్నాయి. అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్లోని మన రాజ్యాంగానికి ప్రత్యేక గుర్తింపు ఉందని అందరినీ సమానంగా చూడాలని.. అందరికీ అవకాశాలివ్వాలని, ఏ వ్యక్తి అయినా తనకు నచ్చిన మతాన్ని స్వీకరించొచ్చని, ఎవరికైనా ప్రశ్నించే హక్కు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి కల్పనాధికారి శ్రీ రామ్,సీపీఓ సంజీవరావు,బీసీ సంక్షేమ అధికారి ఇందిర,వివిధ శాఖలకు చెందిన సిబ్బంది పాల్గొన్నారు.

# బిఎస్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా 75వ రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమం

### ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు మొగ్గం సుమన్



శాయంపేట, నవంబర్ 26 (తీన్మార్ న్యూస్): 75వ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా హన్మకొండ జిల్లా శాయంపేట మండలం కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి బహుజన సంక్షేమ సంఘం (బిఎస్ఎస్) ఆధ్వర్యంలో పూలమాల వేసి రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బహుజన సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు మొగ్గం సుమన్ ప్రముఖ జర్నలిస్ట్ అంకేశ్వరపు ఐలయ్య మాట్లాడుతూ భారత రాజ్యాంగం రాయడం కోసం అంబేద్కర్ రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులు శ్రమించి ప్రపంచ దేశాల రాజ్యాంగాలను పరిశీలించి మన దేశ స్థితిగతులను అర్థం చేసుకొని భారతదేశానికి ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడని కొనియాడారు. అంబేద్కర్ లేకుంటే ఈరోజున ఈ దేశంలో ఉన్నటువంటి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజలు ఒక్కరు కూడా స్వేచ్ఛగా సోదర భావంతో సమానత్వంతో జీవించేవారు కాదని అన్నారు. అంబేద్కర్ సొంత కుటుంబాన్ని త్యాగం చేసి బడుగు బలహీన వర్గాల కోసం వారి అభ్యున్నతి కోసం ఎంతగానో శ్రమించారని తెలిపారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ఈ దేశానికి ఈ ప్రజాస్వామ్య వ్యవస్థకు దిక్సూచిగా ఉందని అన్నారు. అంబేద్కర్ను తను రాసిన రాజ్యాంగాన్ని కొంతమంది మతోన్మాద శక్తులు కలిసి అవమాన పరుస్తున్నారని, ఈ విధానం ను ఇప్పటికైనా మానుకోని, రాజ్యాంగ స్ఫూర్తిని పునికి పుచ్చుకొని అంబేద్కర్ ఆలోచన విధానం కొనసాగించే విధంగా కృషి చేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రవీందర్ ప్రసాద్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# హాస్టల్ విద్యార్థుల పట్ల ప్రభుత్వం చిన్న చూపు

### కాంగ్రెస్ రాజ్యంలో విద్యార్థుల భవిష్యత్ ప్రశ్నార్థకం
### మృత్యుకుహరాలుగా ఆశ్రమ పాఠశాలలు
### పాలన చేతకాక పోతే గద్దె దిగండి.. కానీ మా పిల్లల ప్రాణాలు తీయకండి
### ప్రభుత్వంపై రాపోలు నవీన్ కుమార్ మండిపాటు



నేరేడుచర్ల, నవంబర్ 26 (తీన్మార్ న్యూస్): రేవంత్ రెడ్డి ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల వాంకిడి ఆశ్రమ పాఠశాలలో కలుషిత ఆహారం తిని తీవ్ర అస్వస్థతకు గురై 25 రోజులుగా వెంటిలేటర్ మీద ప్రాణాలతో కొట్టుమిట్టాడిన గిరిజన గురుకుల విద్యార్థిని శైలజ మృతి చెందడం బాధాకరం అని, సీఎం మీకు పాలన చేతకాక పోతే గద్దె దిగండి, కానీ మా పిల్లల ప్రాణాలు తీయకండి అని బీఆరెస్ నాయకులు రాపోలు నవీన్ కుమార్ మండిపడ్డారు. సూర్యాపేట జిల్లా స్థానిక నేరేడుచర్ల బిఆర్ యస్ పట్టణ కార్యాలయంలో హుజుర్నగర్ నియోజకవర్గ బి అర్ యస్ నాయకులు రాపోలు నవీన్ కుమార్ మాట్లాడుతూ కేసీఆర్ పాలనలో గురుకులాలు ఒక భూతల స్వర్గంఅని పిల్లలు అమ్మఒడిలోఉన్నట్టు గా పదిలంగా ఉండేవారని 24%ఇ%7 పిల్లల ఆరోగ్యాన్ని డాక్టర్లు కాపాడే వారని . పిల్లలకు నాలుగు పూటలా మంచి తిండి దొరికేది అన్నారు. చలికాలంలో వులెన్ రగ్గులు ఇచ్చేవారని, కలుషితమైన ఆహారం తిని ఏ విద్యార్థి కూడా ఏ గురుకులంలో కూడా ఆసుపత్రిలో చనిపోలేదని నడిగూడెంలో కరెంటు షాకు తో కాలిన గాయాలైన కీర్తన అనే పేద బిడ్డకు రెండు చేతులు తీయాల్సివస్తే జర్మనీ నుండి ?36 లక్షలతో రెండు కృత్రిమ చేతులను ఆఘమేఘాల మీద దిగుమతి చేసుకొని అమర్చిన గొప్ప మానవతా వాది కేసీఆర్ అన్నారు. మీరేమో అభయహస్తం పేరుతో పిల్లల భవిష్యత్తును చిదిమేస్తున్నారని మీ చేతుల్లో మా పిల్లల ను పెట్టాలంటే భయమేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. పాలన చేతకాక పోతే ఇకనైనా గద్దె దిగండి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మాజీ సర్పంచ్ పల్లెపంగు నాగరాజు, జీలకర్ర రామస్వామి, పెరుమాళ్ళ సతీష్, షేక్ హుస్సేన్ పాల్గొన్నారు.

# మహిళా కళాశాల విద్యార్థులకు హాస్టల్ వసతి కల్పించాలి

- కళాశాలకు రక్షణగా సెక్యూరిటీ సిబ్బందిని నియమించాలి
- యూనివర్సిటీ రిజిస్టర్ మల్లారెడ్డికి వినతిపత్రం
- పిడిఎస్యూ కాకతీయ యూనివర్సిటీ సెక్రటరీ మహేష్




హన్మకొండ కేయు, నవంబర్ 26 (తీన్మార్ న్యూస్): యూనివర్సిటీ మహిళా పీజీ కాళాశాల విద్యార్థినిలకు హాస్టల్ సౌకర్యం లేకపోవడం వలన చాలా మంది విద్యార్థినిలు తమ అడ్మిషన్లను కాన్సల్ చేసుకుంటున్నారు. సూదుర ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థినిలు వసతి సౌకర్యం లేక బయట ప్రైవేట్ హాస్టల్లలో డబ్బులు చెల్లించి ఉండే స్థోమత లేక చాలా మంది విద్యార్థినిలు చదువులు మధ్యలో



ఆపివేసి ఇంటికే పరిమితం అవుతున్నారు. కావున విద్యార్థినిల సౌకర్యర్థం యూనివర్సిటీ అధికారులు వెంటనే హాస్టల్ సౌకర్యం కల్పించాలని అలాగే పీజీ మహిళా కాలేజికి రక్షణగా సెక్యూరిటీ సిబ్బందిని నియమించి ఆకతయిలనుండి విద్యార్థినిలకు రక్షణ కల్పించాల్సిందిగా ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం కాకతీయ యూనివర్సిటీ కార్యదర్శి మచ్చ మహేష్ ఆధ్వర్యంలో యూనివర్సిటీ రిజిస్టర్ మల్లారెడ్డికి వినతిపత్రం అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ మహిళ కళాశాల పిడిఎస్యూ నాయకురాలు సమ్రీన్, జోయా యూనివర్సిటీ నాయకులు కేశవ తదితరులు పాల్గొన్నారు.

# వరి మాగానుల్లో అపరాల సాగు



కన్నాయి గూడెం, నవంబర్ 26 (తీన్మార్ న్యూస్): ములుగు జిల్లా కన్నాయి గూడెం మండలంలోని సర్వాయి మరియు అయిలాపురం గ్రామ పోడు రైతులకు జాతీయ ఆహార భద్రత పథకం క్రింద నలబై అయిదు మందికి నాలుగు కేజీల చొప్పున మినుముల విత్తనాలు ఉచితంగా పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ వరి కోసిన తర్వాత, వున్న తేమలో మినిమలు విత్తకోవాలని సూచించారు , తద్వారా భూసారం పెరగడమే కాకుండా, రైతులకు అదనపు ఆదాయం పొందవచ్చు అని తెలిపినారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి కళ్యాణి రైతులు పాల్గొన్నారు.

# ఉపకార వేతనాల మంజూరీ కొరకు డిసెంబర్ 31 వరకు అవకాశం

జనగామ జిల్లా, నవంబర్ 26 (తీన్మార్ న్యూస్): విద్యార్థులు ఉపకార వేతనాల మంజూరీ కొరకు డిసెంబర్, 31 లోగా ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి బి.రవీందర్ తెలిపారు. 2024-25 సంవత్సరానికి గాను జనగాం జిల్లాలోని అన్ని కళాశాలలో చదువుతున్న బిసి, ఇబిసి, ఫ్రెష్, రెన్యువల్ విద్యార్థినీ, విద్యార్థులు పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ కొరకు దరఖాస్తు చేసుకొనుటకు చివరి తేదీ 31-12-2024గా పేర్కొన్నారు. విద్యార్థిని, విద్యార్థులు www. telanganaepass.cgg.gov.in వెబ్సైట్ నందు వెంటనే దరఖాస్తు చేయుటకు కళాశాల ప్రిన్సిపల్స్ దీనిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు.

# ఘనంగా 75వ భారత రాజ్యాంగ దినోత్సవం



వరంగల్ జిల్లా, నవంబర్ 26 (తీన్మార్ న్యూస్): 75వ భారత రాజ్యాంగ దినోత్సవాన్ని వరంగల్ జిల్లా కలెక్టరేట్లో మంగళవారం ఘనంగా నిర్వహించి రాజ్యాంగ నిర్మాత, బాబా సాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఇంచార్జి అదనపు కలెక్టర్ విజయలక్ష్మి మాట్లడుతూ మన రాజ్యాంగాన్ని ఆమోదించి మనకు మనం అర్పించుకున్న దినంగా రాజ్యాంగ దినోత్సవాన్ని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలెక్టరేట్ ఏఓ శ్రీకాంత్, పర్యవేక్షకులు రమేష్, చంద్రశేఖర్, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి వేగవంతంగా పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్
### ప్రజావాణి ఫిర్యాదులు 35

జగిత్యాల:ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలకు అధిక ప్రాధాన్యతనిస్తూ వచ్చిన ఫిర్యాదులకు సత్వరమే పరిష్కార మార్గం చూపాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు,వినతులను అదనపు కలెక్టర్ బి.ఎస్ లత (రెవెన్యూ ) అదనపు కలెక్టర్ (ఏసిఎల్బి) గౌతమ్ రెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, దరఖాస్తు దారుని సమస్య పై వచ్చే అర్జీలను ఆయా సంబందిత శాఖల అదికారులు పరిశీలించి తగు చర్యలు తీసుకుని అర్జీ దారునికి తెలియజేయాలని అన్నారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 35 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు..ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.ఎస్ లత, రెవెన్యూ అదనపు కలెక్టర్ గౌతమ్ రెడ్డి , జగిత్యాల, కోరుట్ల, మెట్ పల్లి ఆర్డీవో లు , మధుసుధన్, ఎన్. శ్రీనివాస్, జివాకర్, కలెక్టరేట్ ఏ.ఓ. హన్మంతరావు, డిఆర్డిఏ రఘు వరణ్ వివిధ సంబందిత జిల్లా అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో వడ్డీ వ్యాపారుల ఆగడాలు



## పేదల రక్తంతో వడ్డీ వ్యాపారం



ప్రజలపై వడ్డీ భారాన్ని తగ్గించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

వనపర్తి, నవంబర్ 26 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా కొత్తకోట మండలంలో వడ్డీ జలగల ఆగడాలకు అడ్డూఅదుపు లేకుండా పోతోంది. పట్టణస్థాయి నుంచి గ్రామీణ ప్రాంతాల వరకు వడ్డీ దందా కొనసాగుతోంది. వడ్డీ వ్యాపారుల చేతుల్లో చిక్కి సామాన్య, మధ్యతరగతి, చిరుద్యోగులు ఊళ్లు వదులుతున్నారు. ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకుని, వడ్డీలపై వడ్డీలు వసూలు చేస్తూ వ్యాపారులు దోపిడీ చేస్తున్నారు. ప్రైవేటు, వడ్డీ వ్యాపారుల చేతికి చిక్కి పేదలతోపాటు సామాన్యులు, చిరుద్యోగులు అల్లాడిపోతున్నారు. వడ్డీలు కట్టలేక విలవిల్లాడుతున్నారు. వనపర్తి జిల్లాలో చిరు వ్యాపారులైన తోపుడుబండి, చాట్, చికెన, చిల్లర దుకాణాలు, ప్రైవేటు, ప్రభుత్వ చిరుద్యోగులే వడ్డీ వ్యాపారుల వద్ద అప్పులు తీసుకుంటున్నారు. చేనేత, పరిశ్రమల్లో పనిచేసే కార్మికులతోపాటు ప్రైవేటు సెక్టార్‌లో పనిచేసే వేతన జీవులూ అవసరాలకు వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తున్నారు. వ్యాపారులు తమ వద్దకు అప్పుకోసం వచ్చేవారి అవసరాలను బట్టి ఒక్కొక్కరితో ఒక్కోలా వడ్డీ వసూలు చేస్తున్నారు. చిన్నచిన్న వ్యాపారులు, తోపుడుబండ్ల నిర్వాహకులు ఏరోజుకారోజు జరిగే వ్యాపారం మీద ఆధారపడి జీవిస్తుంటారు. అలాంటివారు పెట్టుబడి కోసం డెయిలీ ఫైనాన్స వారిని ఆశ్రయిస్తుంటారు. ఉదయం రూ.90%జూ% ఇస్తే సాయంత్రానికి రూ.వెయ్యి వసూలు చేస్తున్నారు. తద్వారా రోజుకు ఒక్కొక్కరిపై రూ.100 చెల్లించాల్సి ఉంటుంది. మరికొందరైతే రూ.10వేలు ఇచ్చి, పదివారాల్లో రూ.20వేలు జమ చేసుకుంటారు. ఈ లెక్కన వడ్డీ వ్యాపారులు సాగిస్తున్న దందా ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇప్పటికైనా సామాన్య ప్రజలపై వడ్డీ భారం తలెత్తకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# రాజ్యాంగ స్ఫూర్తిని అందరూ ఆచరిద్దాం

**– గ్రామంలో భారత రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవ సంబరాలు**




పాలకీడు, నవంబర్ 26 (తీన్మార్ న్యూస్): స్వాతంత్ర భారతాన్ని ఇప్పటికీ బలంగా, స్థిరంగా, క్రమబద్ధంగా నడిపిస్తున్న భారత రాజ్యాంగానికి ఆమోదం లభించిన నేటి రోజును గౌరవించు కుంటూ మంగళవారం సూర్యాపేట జిల్లా పాలకీడు మండలం జాన్ పహాడ్ గ్రామ సచివాలయంలో భారత జాతీయ ఆవిర్భావ దినోత్సవ సంబరాలు మరియు ప్రజాపాలన ప్రజా విజయోత్సవ కార్యక్రమాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీవో లక్ష్మి, మండల పార్టీ అధ్యక్షుడు సుబ్బారావు విచ్చేసి జాతిపిత మహాత్మా గాంధీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పుష్పంజాలి ఘటించారు. అనంతరం గ్రామ సచివాలయం పారిశుధ్య సిబ్బందికి సన్మానం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎన్.వి. సుబ్బారావు మాట్లాడుతూ దేశ ప్రజలందరికీ న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రా తత్వాలను అందిస్తూ రూపొం దించబడిన మన భారత రాజ్యాంగం 1949 నవంబర్ 26 న ఆమోదించ బడిన సందర్భంగా సామాజిక న్యాయం విలువలకు పెద్దపీట ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగాన్ని రచించిన రూపకర్తలను స్మరిస్తూ దేశ ప్రజలందరికీ భారత రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే ఏడాది పాలన పురస్కరించుకొని ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు కార్యక్రమంలో భాగంగా మండలంలోని ప్రతి గ్రామములో ప్రజా పాలన ఆరు గ్యారంటీలలో భాగంగా ప్రభుత్వం ప్రతి ఒక్కరికి సమన్వయ పాలన అందిస్తుందని ప్రభుత్వం అందించే పథకాలను అందుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు. ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి ఇంజమూరి వెంకటేశ్వర్లు, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పోతురాజు జ్యోతి,అంగన్వాడీ ఉపాధ్యాయురాలు వసుంధర,బిసి సెల్ పేరూరి నాగయ్య, ఐటిసెల్ శేషు, యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీకాంత్, మైనారిటీ షేక్ బాలసైదా, సైదులు, పెద్ద మస్తాన్, మల్లేష్, కృష్ణ, శ్రీను, చారి తదితరులు పాల్గొన్నారు.

# అంత్యక్రియలకు పదివేల రూ. ఆర్థిక సాయం

**శ్రావణి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే పరామర్శ**

ఆత్మకూర్, నవంబర్ 26 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలోని బీసీ కాలానికి చెందిన తెలుగు పోషణ కుమార్తె శ్రావణి మృతి చెందింది. మంగళవారం రోజు ఇట్టి విషయాన్ని తెలుసుకున్న మక్తల్ నియోజకవర్గం శాసనసభ్యులు వాకిటి శ్రీహరి వారి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రాగఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం అంత్యక్రియల నిమిత్తం పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ప్రభుత్వపరంగా కుటుంబానికి అన్ని విధాలు ఆదుకుంటామని కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు ఇట్టి కార్యక్రమంలో ఎండి రహమతుల్లా నల్గొండ శ్రీనివాసులు పుల్లాల్ అశోక్ గడ్డం శ్రీనివాస్ యాదవ్ నాగేష్ మూలమల వినయ్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# గవిద్యార్థుల మరణ మృదంగం ప్రభుత్వ చెవిన పడటం లేదా ?

**– విద్యార్థులు మరణిస్తున్నా ప్రభుత్వంలో చలనం ఉండదా**

**– మాజీ మంత్రి సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి**



వనపర్తి నియోజకవర్గం, నవంబర్ 26 (తీన్మార్ న్యూస్): రాష్ట్రములోని గురుకుల విద్యార్థులు ఫుడ్ పాయిజన్ వల్ల రోజుకో గురుకులంలో విద్యార్థులు అస్వస్థతకు గురై మరణిస్తున్న ప్రభుత్వం పట్టించుకోకుండా ఊదాసినతగా వ్యవహరించడం పట్ల మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. 20 రోజులకు పైగా చికిత్స పొందుతూ నిన్ననే గురుకుల విద్యార్థిని శైలజ మరణించింది. మంగళవారం మళ్లీ ఉమ్మడి పాలమూరు జిల్లా మాగనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ అయి ఆసుపత్రిలో చేరిన 30కి పైగా విద్యార్థులు చేరారని ఇందుకు ,ప్రభుత్వ పర్యవేక్షణ లోపమే సమస్యలకు కారణం అని ఆయన అన్నారు. ఏడాది కావస్తున్నా విద్యా శాఖ, హెూంశాఖ, మున్సిపల్ శాఖమంత్రుల నియామకానికి దిక్కు లేదు. మంత్రి లేక దారితప్పిన గురుకుల విద్యావ్యవస్థ ప్రభుత్వంలోని అనేక శాఖల మీద పర్యవేక్షణ లేకపోవడం మూలంగానే ఇలాంటి సంఘటనలు పునరావృతం అవుతున్నాయి అని ఆయన దుయ్యబట్టారు. గురుకులాల్లో జరుగుతున్న సంఘటనలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి అని ఆసుపత్రి పాలైన విద్యార్థులకు నాణ్యమైన చికిత్స అందించాలి అని ఆయన డిమాండ్ చేశారు. మాగనూరు ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం తిని అస్వస్థతకు గురైన విద్యార్థుల సంఘటనపై ఒక ప్రకటనలో స్పందించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ప్రభుత్వం ఇప్పటికైనా సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోని విద్యార్థులకు భద్రత,తల్లితండ్రులకు భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు.

# జర్నలిస్టులపై డీఈఓ దురుసు ప్రవర్తన

**– విలేకరులు ఇన్వెస్టిగేషన్ కథనాలు రాసే స్వేచ్ఛ లేదా?**

**– వాస్తవాలను వెలుగులోకి తెచ్చే జర్నలిస్ట లపై దాడులు సరికాదు**

**– డీఈవో అశోక్ కుమార్ పై చర్యలు తీసుకోవాలి**

**జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన జర్నలిస్ట్ సంఘాల నాయకులు**

సూర్యాపేట, నవంబర్ 26 (తీన్మార్ న్యూస్): జర్నలిస్టుల పట్ల దురుసుగా ప్రవర్తించిన సూర్యాపేట జిల్లా విద్యాశాఖ అధికారి కె. అశోక్ కుమార్ ను తక్షణమే సస్పెండ్ చేయాలని జర్నలిస్టు సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో ఉన్న విద్యాశాఖ అధికారి కార్యాలయానికి కొంతమంది విలేకరులు వెళ్ళారు. సోమవారం పత్రికలలో వచ్చిన ఒక వార్త విషయమై, అనుసంధానంగా వారి వివరాలు అడగడం కోసం కార్యాలయానికి వెళ్ళగా, జిల్లా విద్య శాఖ అధికారి కె. అశోక్ కుమార్ విలేకరులపై మాటల దాడి చేశారు. నువ్వేమైనా ఆఫీసర్ వా, ఇన్వెస్టిగేటర్ వా లేకపోతే సిఐడి వా.. ఏ గమ్మునుండు.. ఎవడే నీకు రిపోర్టర్ గా ఇచ్చింది. ఆఫీసులలోకి వచ్చి సమాచారం అడగమన్న రైట్స్ మీకు ఎవరిచ్చారు.? ఏమి రాసుకుంటావో రాసుకో పో.! మీపై పోలీసులకు ఫిర్యాదు చేస్తానంటూ బెదిరింపులకు దిగడమే కాకుండా ఆఫీస్ నుంచి బయటికి వెళ్ళు అనే విధంగా ప్రవర్తించారు. ఇదే విషయమై పలువురు జర్నలిస్టులు డీఈఓ పై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ కు వినతి పత్రం ఇచ్చారు. అనంతరం జర్నలిస్ట్ సంఘ నాయకులు మాట్లాడుతూ థాయిలాండ్ లో పర్యటించిన ఉపాధ్యాయుల వివరాలు అడిగితే ఒక్క ఉపాధ్యాయుడు వివరాలు చెప్పి, మిగతా ఇద్దరు ఉపాధ్యాయులను వివరాలు ఇవ్వకపోవడం వెనక ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. డీఈవో అశోక్ పై గతంలో అనేక అవినీతి ఆరోపణలు వచ్చినా, ఈ అధికారిని మార్చకుండా విద్యాశాఖలో తిష్ట వేసి కూర్చున్నాడని పేర్కొన్నారు. ఏ శాఖలోనైనా మంచి, చెడు రెండు ఉంటాయని వాటిని ఉన్నదున్నట్టు రాయడమే జర్నలిస్టుల పని అన్నారు. జర్నలిస్టులు వివరాల కోరితే తప్పుడు సమాచారం ఇచ్చిన డి ఈ ఓ పై ఉన్నతాధికారుల చర్యలు తీసుకోవాలని కోరారు. కథనంలో భాగంగా విలేకరులు జిల్లా అధికారికి ఫోన్ ద్వారా వివరణ కోరినప్పుడు, వివరణ ఇవ్వకపోవడం డీఈవో నియంతృత్వ వైఖరికి నిదర్శనం అన్నారు. పత్రిక విలేకరులకు ఇన్వెస్టిగేషన్ కథనాలు రాసే స్వేచ్ఛ లేదా అని, ఇలాంటి అధికారులు వార్తలు రాస్తున్న జర్నలిస్టులపై బెదిరింపులకు దిగడం సరికాదన్నారు. ఈ విషయంలో జిల్లా కలెక్టర్ విచారణ చేసి తగు న్యాయం చేస్తారని హామీ ఇచ్చారు. జర్నలిస్టుల పై దురుసు ప్రవర్తన మానుకోకపోతే, తగిన గుణపాఠం తప్పదు అన్నారు. పత్రికా విలేకరులపై ఎవరైనా దురుసుగా ప్రవర్తిస్తే జర్నలిస్టులంతా ఉద్యమం చేస్తామంటూ హెచ్చరించారు. ఈ సంఘటనపై జర్నలి సంఘాలు తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు వజ్జ వీరయ్య యాదవ్,ఐతగాని రాంబాబు గౌడ్,ఎస్. సైదులు,బంటు కృష్ణ, శ్యామ్ సుందర్ రెడ్డి, పాల్వాయి జానయ్య,బ్రమ్మచారి,శిగ సురేష్ గౌడ్, శ్రీనివాస్, మోత్కూరి మధు, రామకృష్ణ, నాగరాజు, ఎరుకల సైదులు గౌడ్,రాంబాబు (బాచి), మామిడి శ్రావణ్, వెంకన్న, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాసేవకు ఎర్రజెండా నే సరైన వేదిక

**– సొంతగూటికి సుంకరి క్రాంతి కుమార్**

**– సిపిఎం రాష్ట్ర నాయకులు జూలకంటి, జిల్లా నాయకత్వం గ్రీన్ సిగ్నల్**

**– నవంబర్ 29న ఎర్ర కండువా కప్పుకు నేందుకు రంగం సిద్ధం**

సూర్యాపేట, నవంబర్ 26 (తీన్మార్ న్యూస్): సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలానికి చెందిన బిఆర్ఎస్ కీలక నేత మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి తో ఉన్న సుదీర్ఘ స్నేహంతో ఎమ్మెల్యే గెలుపు కోసం కృషిచేసి టిఆర్ఎస్లోకి వెళ్లిన, పెంచికల్ దిన్నె మాజీ సర్పంచ్ సుంకర క్రాంతి కుమార్ తిరిగి సొంతగూటికి చేరేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. తన చిన్ననాటి మిత్రుడు శానంపూడి సైదిరెడ్డిని శాసనసభ్యునిగా గెలిపించాలనే ఏకైక లక్ష్యంతో ఎర్రజెండాకే అంకితమైన కుటుంబ నేపథ్యాన్ని పక్కనపెట్టి అలనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ సమక్షంలో మాజీ ఎమ్మెల్యే సైదిరెడ్డి నేతృత్వంలో 2018 లో బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. తదనంతరం శానంపూడి సైదిరెడ్డి గెలుపు కోసం అహర్నిశలు కష్టపడి హుజూర్ నగర్ ఉప ఎన్నికలలో సైదిరెడ్డి గెలుపు కోసం ఈ ప్రాంతం నుండే కాక నియోజకవర్గంలోని తనకున్న సన్నిహిత సంబంధాలతో సైదిరెడ్డి గెలుపు కోసం కీలక పాత్ర పోషించారు. తర్వాత జరిగిన పరిణామాలలో శానంపూడి సైదిరెడ్డి సాధారణ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఉత్తమ్ కుమార్ రెడ్డి చేతిలో ఓడిపోయి బిజెపి తీర్థం పుచ్చుకోవడంతో ఆయన వెంట వెళ్లలేక బిఆర్ఎస్ పార్టీలో ఇమడలేక ప్రజాసేవకు ఎర్రజెండా నీడనే సరైన వేదికని ఎర్రజెండా కప్పుకునేందుకు సిద్ధమయ్యారు. ఇదే సందర్భంలో సిపిఎం రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి నుండి ఆహ్వానంతో పాటు జిల్లా నాయకత్వం సహకారంతో సిపిఎం పార్టీలోకి పునరాగమనం చేసేందుకు సూర్యాపేట జిల్లా మహాసభలు వేదికగా నవంబర్ 29న పార్టీలో చేరనున్నారు.

**క్రాంతి కుమార్ నేపథ్యం**


నేరేడుచర్ల మండలం పెంచికల్ దిన్నె గ్రామానికి చెందిన సుంకర క్రాంతి కుమార్ మాజీ ఎమ్మెల్యే అరబండి లక్ష్మీనారాయణ మనవడు. తాత వారసత్వాన్ని పుణికి పుచ్చుకొని విద్యాభ్యాసం నుండి కమ్యూనిజం భావాలతో సిపిఎం పార్టీలో చేరి పార్టీలో ఎస్ఎఫ్ఐ హుజూర్నగర్ డివిజన్ అధ్యక్షులుగా, హుజూర్నగర్ డివిజన్ డివైఎఫ్ఐ కార్యదర్శిగా, ఉమ్మడి నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులుగా, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులుగా, జన విజ్ఞాన వేదిక, పౌర స్పందన వేదిక లాంటి పలు ప్రజాసంఘాలలో కీలక భూమిక పోషించి పలు పదవులు చేపట్టే క్రమంలో తన స్వగ్రామమైన పెంచికల్ దీన్నె గ్రామ సర్పంచ్ గా సేవలందించారు. ప్రస్తుతం తన సతీమణి న్యాయవాది కావడంతో స్వతహాగా తానూ న్యాయవాది కావడం తన సతీమణికి సహకారం అందిస్తూనే పార్టీ కార్యకలాపాలలో చురుకుగా పాల్గొంటూ సామాజిక సేవా కార్యక్రమాలలో భాగంగా నేరేడుచర్ల లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా పనిచేశారు. పౌర స్పందన వేదిక జిల్లా ఉపాధ్యక్షుడుగా ప్రస్తుతం సేవలందిస్తున్నారు. స్వతహాగా క్రాంతి నికేతన్ స్వచ్ఛంద సేవా సంస్థ, పెంచికల్ దిన్నె బిక్కసాని కృష్ణకుమారి ట్రస్ట్ వైస్ చైర్మన్ గా ఎందరో నిరుపేదలకు సహకారం అందించారు.

**బలం పుంజుకోనున్న సిపిఎం**

సుంకర క్రాంతి కుమార్ సిపిఎం పార్టీలోకి పునరాగమనంతో మండలంలో సిపిఎం పార్టీ బలం పుంజుకోనుంది. గ్రామీణ స్థాయిలో బలమైన పునాదులు కలిగిన సిపిఎం పార్టీ ఇటీవల కాలంలో రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో సిపిఎం పార్టీ శ్రేణుల్లో కొంత నైరాశ్యం నెలకొంది. బిఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోవడం, కొందరు కీలక గ్రామస్థాయి పట్టణస్థాయి నాయకులు తిరిగి సొంతగూటికి చేరాలన్న ఆలోచనలో ఉండడం, హుజూర్నగర్ నియోజకవర్గంలో అధికార పార్టీకి సరైన ప్రత్యామ్నాయం లేకపోవడం గత ఉద్యమాల పునాదుల వారసత్వంతో ఎర్రజెండా బలపడే అవకాశం ఉంది.



# రైతాంగాన్ని ముంచేస్తున్న రైసెమిలర్లు



**రైతాంగం దృష్యా గత ప్రభుత్వమే మేలు**

వనపర్తి, నవంబర్ 26 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా పలు మండలంలో రైతన్నలు అరిగొసలు పడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన సన్న వడ్లకు 500 రూపాయల బోనాస్ ను ఇప్పటి వరకు ఇవ్వకపోగా ఎండపెట్టిన వడ్లకు 14 వరకు మ్యాచర్ నీ చూసి, సంచికి 41.250 గ్రా. గా నింపి రైసెమిల్లుకి తరలించిన తరువాత వడ్లలో రాలు, గడ్డి, వస్తున్నాయి అని మీ వడ్లు సరిగా ఎండలేదు, మ్యచర్ రాలేదు అని కొన్ని లోడ్ లారి లను వాపస్ పంపగా, మరి కొందరి రైతుల వడ్ల సంచులలో 41.250 గ్రామ్స్ కి మినహా 1కేజీ వడ్లను తరిగించి రైతులని ముంచేస్తున్నారని, ఇది ఇలా ఉంటే మరి కొన్ని గ్రామంలో ధాన్య సిరులను పోసి దాదాపు 20 రోజులు అవుతున్న ఇంత వరకు వడ్లను కొనుగోలు చేయుటం లేదని రైతులు లబదిబోమంటున్నారు. గత ప్రభుత్వం లో ఎలాంటి బోనస్ లు లేకున్నా రైతులు ఆనందంగా ఉన్నారని ఇప్పటికైనా ప్రభుత్వం మేలుకొని రైతుల పై దృష్టి సారించాలని ప్రజలు అనుకుంటున్నారు.

# అందుబాటులోకి క్యూ ఆర్ కోడ్

హైదరాబాద్: ప్రయాణికులు, వినియోగదారులకు దక్షిణ మధ్య రైల్వే శుభవార్త చెప్పింది. నగదు సమస్యను పరిష్కరించడానికి క్యూఆర్ కోడ్ సదుపాయాన్ని తీసుకొచ్చింది. సౌత్ సెంట్రల్ రైల్వే పరిధిలోని 6 డివిజన్లలో దీన్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. దీంతో పేమెంట్ సులభం అవుతుందని అధికారులు చెబుతున్నారు.నగదు రహిత లావాదేవీలను ప్రోత్సహించడానికి, డిజిటల్ చెల్లింపులను పెంచడానికి, దక్షిణ మధ్య రైల్వే కీలక నిర్ణయం తీసుకుంది. జోన్‌లోని ఆరు డివిజన్‌లలో ఉన్న రైల్వే స్టేషన్‌లలోని 35 ప్రధాన పార్శిల్ కార్యాలయాలలో 'క్యూఆర్ కోడ్' సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. సికింద్రాబాద్ డివిజన్‌లోని సికింద్రాబాద్, హైదరాబాద్, వరంగల్, బీదర్, కాజీపేట, లింగంపల్లి, హైదరాబాద్ డివిజన్‌లోని కాచిగూడ, నిజామాబాద్, విజయవాడ డివిజన్‌లో విజయవాడ, రాజమండ్రి, ఏలూరు, సామర్లకోట, గుడివాడ, తెనాలి, గూడూరు, కాకినాడ టౌన్, కాకినాడ పోర్టు, మచిలీపట్నం, నర్సాపూర్, గుంతకల్ డివిజన్‌లోని కడప, అనంతపురం, రాయచూర్, ధర్మవరం, తిరుపతి, గుంతకల్, రేణిగుంట, ధోనే, చిత్తూరు, నంద్యాల, గుంటూరు డివిజన్‌లో ఈ సౌకర్యాన్ని ప్రవేశపెట్టిందిసికింద్రాబాద్ డివిజన్‌లోని సికింద్రాబాద్, హైదరాబాద్, వరంగల్, బీదర్, కాజీపేట, లింగంపల్లి, హైదరాబాద్ డివిజన్‌లోని కాచిగూడ, నిజామాబాద్, విజయవాడ డివిజన్‌లో విజయవాడ, రాజమండ్రి, ఏలూరు, సామర్లకోట, గుడివాడ, తెనాలి, గూడూరు, కాకినాడ టౌన్, కాకినాడ పోర్టు, మచిలీపట్నం, నర్సాపూర్, గుంతకల్ డివిజన్‌లోని కడప, అనంతపురం, రాయచూర్, ధర్మవరం, తిరుపతి, గుంతకల్, రేణిగుంట, ధోనే, చిత్తూరు, నంద్యాల, గుంటూరు డివిజన్‌లో ఈ సౌకర్యాన్ని ప్రవేశపెట్టింది. ఈ సదుపాయం పార్సెల్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌పై ప్రభావం చూపుతుందని అధికారులు భావిస్తున్నారు. క్యూఆర్ కోడ్ డిస్‌ప్లే పరికరాలను పార్శిల్ కార్యాలయాల వద్ద ఇన్‌స్టాల్ చేసినట్టు వెల్లడించారు. వీటిని పార్సెల్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌తో అనుసంధానించినట్టు వివరించారు. ఈ సదుపాయం పార్శిల్ బుకింగ్ లావాదేవీలను త్వరగా పూర్తి చేయడానికి ఉపయోగపడుతుందని.. సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ వివరించారు. వినియోగదారులకు అవాంతరాలు లేని, సురక్షితమైన, సౌకర్యవంతమైన చెల్లింపు విధానం అని జైన్ అభిప్రాయపడ్డారక్యూఆర్ కోడ్ ద్వారా చెల్లింపుల విషయంలో ఎలాంటి సమస్య తలెత్తినా.. అధికారులు వెంటనే పరిష్కరిస్తారని సౌత్ సెంట్రల్ రైల్వే స్పష్టం చేస్తోంది. వినియోగదారులు వీటి ద్వారానే చెల్లింపులు చేయాలని సూచిస్తోంది. క్యూఆర్ కోడ్ ఏర్పాటుపై వినియోగదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.


# మళ్లీ పెరిగిన రియల్ వ్యాపారం

హైదరాబాద్: హైదరాబాద్ లో రియల్ ఎస్టేట్ రంగం పుంజుకుంటుంది. గడచిన ఆరు నెలల్లో దేశంలోని ఏడు ప్రధాన నగరాల్లో హైదరాబాద్ స్థిరాస్తి మార్కెట్ బలమైన వృద్ధిని కనబరిచిందని స్థిరాస్తి కన్సల్టెన్సీ సంస్థ నైట్ ఫ్రాంక్ ఇండియా నివేదిక తెలిపింది. అక్టోబర్‌లో హైదరాబాద్ లో స్థిరాస్తి రిజిస్ట్రేషన్లు 20 శాతం పెరిగాయని, రియల్ ఎస్టేట్ మార్కెట్ కార్యకలాపాలలో చెప్పుకోదగ్గ పెరుగుదలను కనిపించిందని ఈ సంస్థ సర్వే రిపోర్టు తెలిపింది. అక్టోబర్ నెలలో మొత్తం 5,985 రెసిడెన్షియల్ యూనిట్లు విక్రయించారు. రూ. 3,617 కోట్ల గృహాల అమ్మకాలు జరిగాయని సర్వే తెలిపింది. హైదరాబాద్ నగరంలో నివాస ప్రాపర్టీ లావాదేవీలలో ఏడాదికి 14 శాతం పెరుగుదల నమోదు అవుతున్నట్లు నైట్ ఫ్రాంక్ సంస్థ తెలిపింది.ఆగస్టు, సెప్టెంబరులో రియల్ ఎస్టేట్ అమ్మకాలు క్షీణించాయని, అయితే అక్టోబర్ బలమైన రికవరీ సాధించినట్లు నైట్ ఫ్రాంక్ సంస్థ తెలిపింది. ఆగస్టులో 27 శాతం, సెప్టెంబరులో 24 శాతం రియల్ ఎస్టేట్ విక్రయాలు క్షీణించాయి. అక్టోబర్‌లో 20 శాతం స్థిరాస్తి మార్కెట్ పుంజుకున్నట్లు సర్వేలో స్పష్టమైంది.అక్టోబర్ నెలలో రంగారెడ్డి 43 శాతం, మేడ్చల్-మల్కాజిగిరి 41 శాతం, హైదరాబాద్ 16 శాతం ఆస్తి రిజిస్ట్రేషన్లు జరిగాయని నైట్ ఫ్రాంక్ సంస్థ తెలిపింది. హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మార్కెట్‌లో ఇండ్ల విక్రయాలు బలంగా ఉన్నాయి. 59 శాతం గృహాలు రూ. 50 లక్షల కంటే తక్కువ ధరకు విక్రయించారు. అలాగే ప్రీమియం ఇళ్ల కొనుగోలుపై వినియోగదారుల ఆసక్తి పెరుగుతున్నట్లు నివేదిక పేర్కొంది. అలాగే రూ. 1 కోటి కంటే ఎక్కువ ధర ఉన్న ఆస్తుల విక్రయాలు గత ఏడాదితో పోలిస్తే 36 శాతం పెరిగాయి. దీంతో పాటు పెద్ద ఇళ్లకు అంటే 2 వేల చదరపు అడుగుల కంటే ఎక్కువ విస్తీర్ణం ఇండ్లకు డిమాండ్ పెరిగిందని ఈ సంస్థ తెలిపింది. వీటి రిజిస్ట్రేషన్లలో 12 శాతం పెరిగిందని పేర్కొంది. ఇది గత సంవత్సరంలో 11 శాతంగా ఉందని వెల్లడించింది. హైదరాబాద్‌లో రెసిడెన్సియల్ ప్రాపర్టీల సగటు ధర కూడా అక్టోబర్‌లో 7 శాతం పెరిగింది. సంగారెడ్డిలో 13 శాతం పెరుగుదలలో నమోదైంది. ఆగస్టు నెలలో హైదరాబాద్ లో 6439 ఇళ్ల రిజిస్ట్రేషన్లు జరిగాయి. వీటి విలువ రూ.4043 కోట్లు. గతేడాదితో పోలిస్తే రిజిస్ట్రేషన్లు 17 శాతం పెరిగాయి. ఈ ఏడాది జనవరి నుంచి ఆగస్టు వరకు 8 నెలల్లో 54,483 ఇండ్ల రిజిస్ట్రేషన్లు జరిగాయని నైట్ ఫ్రాంక్ నివేదిక పేర్కొంది. తాజా లెక్కలతో హైదరాబాద్ రియల్ ఎస్టేట్ జోరు తగ్గలేదని అర్థమవుతోంది.గడచిన ఆరు నెలల్లో దేశంలోని ఏడు ప్రధాన నగరాల్లో హైదరాబాద్ నగర స్థిరాస్తి మార్కెట్ బలమైన వృద్ధిని కనబరిచిందని ప్రముఖ స్థిరాస్తి కన్సల్టెన్సీ అన్ రాక్ ప్రకటించింది. 2023 - 2024 ప్రథమార్థంతో పోల్చితే 2024 - 25 మొదటి ఆరు నెలల్లో ఇళ్ల ధరలు 37 శాతం పెరిగాయని అన్ రాక్ విశ్లేషించింది.

# కోర్టు తీర్పు పైనే ఆశలు!

**- న్యాయం కోసం ఎదురుచూస్తున్న గురుకుల అభ్యర్థులు.**

**- గురుకుల అభ్యర్థుల చివరి ప్రయత్నం.**




గోదావరిఖని : గత పది నెలలుగా గురుకుల అభ్యర్థులు న్యాయం చేయాలని, డౌన్ మెరిట్ అవకాశం కల్పించాలని, మిగిలిపోయిన పోస్టులను బ్యాక్ లాగ్ చేయకుండా డౌన్ మెరిట్ అవకాశం కనిపించాలని ప్రభుత్వానికి మొరపెట్టుకుంటున్నారు. అయినా వారి మొర ప్రభుత్వం,అధికారులు, మంత్రులు ఎమ్మెల్యేలు పట్టించుకున్న పాపాన పోలేదు. వారు చేసేది ఏమీ లేక కోర్టు ను ఆశ్రయించారు. చివరికి కోర్టు తీర్పు కొరకు ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారు. నిరుద్యోగులంతా తల ఇంత డబ్బులు వేసుకొని. గురుకుల అభ్యర్థులు కోర్టు ద్వారా న్యాయం జరుగుతుందని, ఆశతో గురుకుల అభ్యర్థులంతా మనిషికి కొంత డబ్బులు వేసుకొని కోర్టులోకేసు వేసుకున్నారు. ముఖ్యంగా కోర్టు కేసులో డౌన్ మెరిట్,న్యాయం కోసం కొందరు నిరుద్యోగులు వారు చేసే ప్రైవేటు ఉద్యోగాలు , కుటుంబాలను సైతం వదులుకొని ప్రతిరోజు లాయర్ల చుట్టూ, కోర్టు చుట్టూ ఆశతో తిరుగుతున్నారు. ఏది ఏమైనా గురుకుల అభ్యర్థులకు కోర్టు ద్వారా లాభం జరగాలని అందరు అనుకుంటున్నారు. గురుకుల అభ్యర్థుల విన్నపం. గత ప్రభుత్వం గురుకులాల్లో 9210 ఉద్యోగాలకు నోటిఫికేషన్ జారీ చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినాక గురుకుల ఫలితాలు ప్రకటించి ఆగమేఘాలమీద అధికారులు ముఖ్యమంత్రి మెప్పు పొందేందుకు కొందరికి ఉద్యోగాలు పత్రాలు అందజేసింది. ముఖ్యంగా గురుకుల ఈ ఉద్యోగాల్లో డీల్,జెల్,పీజీటీ,టీజీటీ, అభ్యర్థులకు కామన్ పేపర్ ఒకటే పెట్టడం ద్వారా ఒకే అభ్యర్థి మూడు,నాలుగు ఉద్యోగాలు సాధించారు. కానీ ఒకే అభ్యర్థి ఒకే ఉద్యోగం చేస్తాడు. ఇలా అన్ని ఉద్యోగం పొందిన అభ్యర్థి నుండి( రిలీక్విష్మెంట్ ) మిగిలిన ఉద్యోగాలు వదులుకుంటున్నానని ఉద్యోగం వచ్చిన అభ్యర్థి నుండి అవకాశం కల్పించి. మిగిలిపోయిన పోస్టులకు డౌన్ మెరిట్ అవకాశం కల్పించాలని గురుకుల అభ్యర్థుల ప్రధాన డిమాండ్ ఇంతవరకు ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతి రాకపోవడంతో గురుకుల అభ్యర్థులంతా చేసేది ఏమీలేక కోర్టును ఆశ్రయించారు. వారంతా కోర్టు తీర్పు కోసం ఆశతో ఎదురుచూస్తున్నారు.

# రవాణా శాఖలో ప్రమోషన్స్‌కు డీపీసీ గ్రీన్ సిగల్

**- ఇద్దరు డీటీసీలకు జేటీసీలుగా.. ఆరుగురు ఆర్టీవోలకు డీటీసీలుగా ఉద్యోగోన్నతి**

**- నేడో, రేపో వెలువడనున్న ప్రభుత్వ ఉత్తర్వులు**

**- త్వరలో ఎంవీఐలకు ఆర్టీవోలుగా ఉద్యోగోన్నతులు**




సిటీ: రవాణాశాఖలో ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఉద్యోగోన్నతుల అంశానికి ఎట్టకేలకు తెరపడింది. ఆ శాఖలో ఖాళీగా ఉన్న జాయింట్ ట్రాన్స్‌పోర్టు కమిషనర్లు(జేటీసీలు), డిస్ట్రిక్ ట్రాన్స్‌పోర్టు కమిషనర్ల(డీటీసీలు) ప్రమోషన్స్‌కు ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి వికాస్‌రాజ్ నేతృత్వంలోని డిపార్టుమెంటల్ ప్రమోషన్ కమిటీ ఆమోదం తెలిపింది. జేటీసీలుగా.. రంగారెడ్డి డీటీసీ మామిండ్ల చంద్రశేఖర్ గౌడ్, మహబూబ్‌నగర్ డీటీసీ శివ లింగయ్యకు ఉద్యోగోన్నతి లభించింది. డీటీసీలుగా.. ఉప్పల్ ఆర్టీవో వాణి, ఖమ్మం ఆర్టీవో అఫ్రిన్, మెహదీపట్నం ఆర్టీవో కిషన్, కొత్తగూడెం ఆర్టీవో సదానందం, నాగోల్ ఆర్టీవో రవీందర్ కుమార్, సూర్యాపేట ఆర్టీవో సురేష్‌రెడ్డికి ఉద్యోగోన్నతి కల్పిస్తూ.. డిపార్టుమెంటల్ ప్రమోషన్ కమిటీ ఆమోద ముద్ర వేసింది. నేడో రేపో ప్రభుత్వ ఉత్తర్వులు వెలువడనున్నాయి. ఇదిలావుంటే, ప్రమోషన్లకు డీపీసీ కమిటీ ఓకే చెప్పడంతో అధికారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా స్పెషల్ చీఫ్ సెక్రెటరీ వికాస్‌రాజ్, రవాణా శాఖ కమిషనర్‌కు అధికారులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఖాళీ అవ్వనున్న ఆర్టీవోల స్థానాల్లో ఎంవీఐలకు రెండ్రోజుల్లో సర్కారు ఉద్యోగోన్నతి కల్పించనున్నట్టు సమాచారం.

# హక్కుల సాధన కోసమే సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికుల సమ్మె.

**- పర్మనెంట్ కార్మికుల సంఘం అధ్యక్షుడు బయ్యపు మనోహర్ రెడ్డి.**



కమాన్ పూర్: సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికుల హక్కుల సాధన కోసమే సమ్మె చేయడం జరుగుతుందని బసంత్ నగర్ సిమెంట్ ఫ్యాక్టరీ కార్మిక సంఘం అధ్యక్షుడు బయ్యపు మనోహర్ రెడ్డి అన్నారు. కెసోరాం సిమెంట్ కర్మాగారంలో సోమవారం కార్మికులు సమ్మె ప్రారంభించారు. కార్మిక నాయకులు పర్మనెంట్ యూనియన్ అధ్యక్షులు బయ్యపు మనోహర్ రెడ్డి ప్యానెల్ మెరుగైన బోనస్ ఇవ్వాలని గత నెల రోజులుగా పలు దఫాలుగా చర్చలు జరిపి ,పది రోజులు రిలే నిరాహార దీక్షలు చేపట్టినప్పటిన తరుణం లో కంపెనీ యాజమాన్యం దిగివచ్చి హామీలు ఇస్తూ , మాట తప్పుతూ కార్మికులకు న్యాయం చేయడం లేదు ..మెరుగైన బోనస్ చెల్లించడం లేదు.కార్మికుల హక్కుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ ,నాయకత్వ పోరాటాలకు సైతం పూర్తి స్థాయిలో స్పందించని తరుణం లో ఈరోజు ఉదయం 6 గంటలకు కార్మికులందరూ విధులకు గైర్హాజరయ్యారు నాయకులు బయ్యపు మనోహర్ రెడ్డి ప్యానెల్ ఆధ్వర్యంలో సమ్మెకు దిగారు . 52000 బోనస్ వెంటనే చెల్లించాలని డిమాండ్ తో సమ్మె కొనసాగుతోంది . ఇట్టి కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి దాడి మహేష్ ,వర్కింగ్ ప్రెసిడెంట్ పర్శవేని శ్రీనివాస్ యాదవ్,క్లబ్ సెక్రటరీ పోతుల ప్రసాద్ ,బాడీ మెంబర్లు ,పర్మనెంట్ కార్మిక సోదరులు, కన్నాల రాణపూర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను మానుకోవాలి

**26న జరిగే నిరసన ను విజయవంతం చేయాలి**

**ఐఎఫ్టీయూ నేతలు కరపత్రం ఆవిష్కరణ**

కోరుట్ల:కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను మానుకోవాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 26న జరిగే నిరసనలను విజయవంతం చేయాలని కోరుతూ పట్టణంలోని ఐఎఫ్టీయూ నేతలు తమ కార్యాలయం కరపత్రం ఆవిష్కరించారు..ఈ సందర్భంగా ఏఐకెఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి లెల్లల బాలకృష్ణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ విధానాలతో కార్పొరేట్ శక్తులే ప్రయోజనం పొందుతున్నాయని, కార్మికులకు, రైతులకు, సామాన్య ప్రజలకు ఎలాంటి ప్రయోజనం పొందడం లేదని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు కార్మిక కోడ్ ల వల్ల కనీస వేతనం, ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత, 8 గంటల పని దినం, ట్రేడ్ యూనియన్ హక్కులు అగమ్య గోచరంగా మారనున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే బీజేపీ పాలిత ప్రాంతాలలో కార్మికులు పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని దినాలను రద్దుచేసి పన్నెండు గంటల పని దినాన్ని అమలులోకి తీసుకొచ్చారని ఆందోళన వ్యక్తం చేశారు .అన్ని పంటలకు మద్దతు ధర వ్యవసాయ ఖర్చుకు యాభై శాతం అదనంగా జోడించి అమలు చేయాలని, రుణమాఫీ చట్టం చేయాలని అనేక సంవత్సరాలుగా రైతులు పోరాడుతున్న బిజెపి ప్రభుత్వం పట్టించుకోవడంలేదని విమర్శించారు. కార్మికులకు కనీస వేతనం ఇరవై ఆరు వేల రూపాయలు, పెన్షన్ పది వేల రూపాయలు ఇవ్వాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రయివేటికరణ ఆపాలని, స్కీం వర్కర్ల, వివిధ రంగాల కార్మికుల, రైతుల, శ్రామికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్త నిరసనలో భాగంగా జిల్లాలో మండల, గ్రామ స్థాయిలో విస్తృతంగా ప్రచారం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ నెల 26న జిల్లా కేంద్రంలోని తహసీల్దార్ చౌరస్తా వద్ద జరిగే నిరసన కార్యక్రమంలో వివిధ వర్గాల ప్రజానికం పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి పుప్పాల శ్రీకాంత్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సూతరి రాములు, ఐఎఫ్టీయూ జిల్లా కార్యదర్శి చింతా భుమేశ్వర్, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు జి.తిరుపతి నాయక్, సీఐటీయూ జిల్లా నాయకులు ఎం.ఎ చౌదరి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు చెన్నా విశ్వనాథం, ఎండి.మౌలాన తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ స్థానాన్ని కవిత రీ ప్లేస్ చేస్తారా...!



హైదరాబాద్: బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, మాజీ సీఎం కేసీఆర్ కుమార్తె కల్వకుంట్ల కవిత మళ్లీ రాజకీయాల్లో యాక్టివ్ అయ్యారు. అటు సోషల్ మీడియాలో పోస్టులు పెడుతూనే ఇటు ప్రజాక్షేత్రంలోనూ అడుగుపెట్టారు. ఇటీవల అదానీ కేసు విషయంలో కవిత కేంద్రంపై విమర్శలు కురిపించిన సంగతి తెలిసిందే. ఆ తరవాత గురుకులలో ఫుడ్ పాయిజన్ కు గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థినిని పరామర్శించి కాంగ్రెస్ సర్కార్ పై విమర్శలు కురిపించారు. దీంతో కవితక్క ఈజ్ బ్యాక్ అని ఆ పార్టీ నేతలు, జాగృతి తమ్ముళ్లు సంబురాలు చేసుకుంటున్నారు. అయితే కవిత రీఎంట్రీ పార్టీ కార్యకర్తల్లో జోష్ పెంచినా అన్న కేటీఆర్ కు మాత్రం పోటు తప్పదనే వార్తలు గుప్పుమంటున్నాయి. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి కవిత జైలులోనే ఉన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పార్టీని ముందుండి నడిపిస్తున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వం ఏర్పడి నెల తిరగకముందే ఆయన విమర్శలు చేయడం పార్టీకి నెగిటివిటీని తెచ్చిపెట్టింది. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన ప్రతి పథకంలో బొక్కలు వెతకడం.. ఏ పని ముందేసుకున్నా ప్రెస్ మీట్ పెట్టి విమర్శించడంతో కేటీఆర్ పై ప్రజలకే కాకుండా సొంతపార్టీ నేతలకు సైతం విసుగు వచ్చిందట.కేవలం సోషల్ మీడియా, యూట్యూబ్ ఛానళ్ల కారణంగానే తాము ఓడిపోయామని ఆయన చెప్పడంతో పాటూ ఇప్పుడు కేవలం సోషల్ మీడియానే నమ్ముకుని రాజకీయాలు చేయడం ఆ పార్టీ నేతలకు సైతం నచ్చడంలేదట. ఇక లోక్ సభ ఎన్నికల సమయంలో ఉద్యమ పార్టీకి ఘోరపరాభవం కలగటానికి కూడా ఆయనే కారణమని విమర్శలు వచ్చాయి. కేటీఆర్ కు అర్బన్ కు రూరల్ కు తేడా తెలియదని బీఆర్ఎస్ సోషల్ మీడియా బహిరంగంగా కామెంట్లు చేసింది. కేటీఆర్ హైదరాబాద్ లో ఇచ్చిన స్పీచ్ నే ఆదిలాబాద్ లో ఇచ్చి విమర్శలపాలయ్యారు.లోక్ సభ ఎన్నికల్లో ఘోరపరాభవం తరవాత కూడా ఆయన తీరుమారలేదు. తమ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఎలా వ్యవహరించారో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా ఆ తీరుగానే వ్యవహరిస్తున్నారు. దీని ఫలితంగా పార్టీకి చాలా మంది సీనియర్లు దూరం అయ్యారు. జిల్లాలు, గ్రామస్థాయిలోనూ బీఆర్ఎస్ చాలా మంది కార్యకర్తలను కోల్పోవాల్సి వచ్చింది. ఈ పరిణామాల నేపథ్యంలో కేసీఆర్ కొడుకు కేటీఆర్‌ను కాకుండా కవితను ముందుంచి రాజకీయాలు చేయాలని భావిస్తున్నారట. ఈ నేపథ్యంలోనే జైలుకు వెళ్లొచ్చిన గ్యాప్ లో కేసీఆర్ కూతురుకు రాజకీయ పాఠాలు భోదిస్తున్నారని అప్పట్లో వార్తలు వినిపించాయి.అంతే కాకుండా కవితను ముందుంచి రాజకీయాలు చేసేందుకు త్వరలోనే పార్టీలో కీలక పదవి అప్పగించబోతున్నట్టు ప్రచారం జరగుతోంది. గతంలో బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలిగా గుండు సుధారాణి వ్యవహించిన సంగతి తెలిసిందే. ఆమె పార్టీకి గుడ్ బై చెప్పి కాంగ్రెస్ లో చేరారు.చాలా కాలం నుండి బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలి స్థానం ఖాళీగానే ఉంది. ఇప్పుడు ఆ స్థానంలో కవితను నియమించబోతున్నట్టు తెలుస్తోంది. అదే జరిగితే కవిత పార్టీలో మరింత కీలకంగా మారే అవకాశం ఉంది. అంతే కాకుండా ఇప్పటికే కేటీఆర్ పై పార్టీలో వ్యతిరేకత నెలకొనగా కవిత జాగ్రత్తగా వ్యవహరిస్తే కేసీఆర్ తరవాత తానే కీలకంగా మారే అవకాశాలు సైతం ఉన్నాయి.

# జిల్లాలో త్వరలోనే 150 పడకల ఆస్పత్రి

**- సన్న వడ్లకు బోనస్‌ను రైతుల ఖాతాలో వేస్తున్నాం**

**- ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీ అమలు : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్**



హుస్నాబాద్ రూరల్: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీ అమలు చేస్తున్నదని, త్వరలోనే 150 పడకల ఆస్పత్రికి శంకుస్థాపన చేస్తామని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. సోమవారం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లోని అంబేద్కర్ చౌరస్తాలో 'ప్రజా పాలన %-% ప్రజా విజయోత్సవాలు'లో భాగంగా ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలపై పాటలు, నృత్యాల ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. ప్రజల ఆశీర్వాదంతో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని, ఎమ్మెల్యేగా గెలిచి మంత్రి అయ్యాననీ అన్నారు. ఏడాది కాలంగా ప్రభుత్వం చేసిన కార్యక్రమాలను ప్రజలకు చెప్పడానికే ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామని తెలిపారు. సన్నవడ్లకు రూ.500 బోనస్ ఇస్తామని చెప్పామని, రైతుల ఖాతాల్లో బోనస్ పడుతుందని చెప్పారు. రూ.2 లక్షల రుణమాఫీ పూర్తయిందనీ, రుణమాఫీ కానీ వారి కుటుంబ నిర్ధారణ జరుగుతుందన్నారు. పదేండ్లలో గురుకుల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, వారందరికీ 40 శాతం డైట్, కాస్మొటిక్ చార్జీలు పెంచామని తెలిపారు. కుర్చీ వేసుకుని గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి చేస్తామని గత ప్రభుత్వం చెప్పిందని, కానీ కట్టలేదని విమర్శించారు. ఇప్పుడు కాలువల నిర్మాణం కోసం రూ. 433 కోట్లు కేటాయించి, మూడు జిల్లాల కలెక్టర్ల ఆధ్వర్యంలో భూసేకరణ జరుగుతుందని తెలిపారు. పారిశ్రామిక కారిడార్ తెచ్చి యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. హుస్నాబాద్ నుంచి కరీంనగర్, హుస్నాబాద్-జనగాం వెళ్ళే రోడ్ల విస్తరణ జరుగుతుందన్నారు. ఉపాధి అవకాశాలు మెరుగు పరచడానికి సెట్విన్ కేంద్రాన్ని తెచ్చామన్నారు. కంప్యూటర్, బ్యూటిఫికేషన్, మోటార్ రిపేర్ తదితర వాటిపై శిక్షణ ఇస్తున్నామని, అందరూ ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం మన్ చౌదరి, మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత, సిద్దిపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి, సింగిల్ విండో చైర్మన్ బొలిసిటీ శివయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షులు బంక చందు అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భువీ, చాహర్‌లకు జాక్‌పాట్

### రహానె, పృథ్వీషా, మయాంక్‌లకు నిరాశ
### ఆసక్తికరంగా సాగిన ఐపిఎల్ వేలం పాట



జెడ్డా: ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్) మెగా వేలం పాట ఆసక్తికరంగా సాగుతోంది. సౌదీ అరేబియాలోని జెడ్డా నగరం వేదికగా ఈ వేలం పాట జరుగుతున్న సంగతి తెలిసిందే. సోమవారం రెండో రోజు కూడా పలువురు ఆటగాళ్లు భారీ ధరకు అమ్ముడు పోయారు. వీరిలో భారత ఫాస్ట్ బౌలర్లు అధికంగా ఉండడం విశేషం. టీమిండియా వెటరన్ స్పీడ్‌స్టర్ భువనేశ్వర్ కుమార్‌ను సొంతం చేసుకునేందుకు ఆయా ఫ్రాంచైజీలు తీవ్రంగా పోటీపడ్డాయి. రెండు కోట్ల రూపాయల కనీస ధరతో బరిలోకి దిగిన భువనేశ్వర్‌ను చివరికి బెంగళూరు రూ. 10.75 కోట్లకు సొంతం చేసుకోవడం విశేషం.

భువీ కోసం ముంబై, లక్నోలు ఆరంభంలో గట్టిగా ప్రయత్నించాయి. కానీ అనూహ్యంగా రంగంలోకి దిగిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు భారీ మొత్తం చెల్లించి భువీని దక్కించుకుంది. మరో భారత ఫాస్ట్ బౌలర్ దీపక్ చాహర్ కూడా భారీ ధరకు అమ్ముడు పోయాడు. అతన్ని రూ. 9.25 కోట్లకు ముంబై ఇండియన్స్ కొనుగోలు చేసిది. ముకేశ్ కుమార్ కోసం కూడా ఫ్రాంచైజీలు తీవ్రంగా పోటీ పడ్డాయి. చివరికి రూ. 8 కోట్లకు ఢిల్లీ ఆర్‌టిఎమ్ కార్డు ఉపయోగించి ముకేశ్‌ను దక్కించుకుంది. ఆకాశ్‌దీప్ కూడా భారీ ధరకు అమ్ముడు పోయాడు. అతన్ని లక్నో రూ. 8 కోట్లు వెచ్చించి కొనుగోలు చేసింది. భారత్‌కు చెందిన మరో స్పీడ్‌స్టర్ తుషార్ పాండేను రూ. 6.50 కోట్లకు రాజస్థాన్ సొతం చేసుకుంది. అతను కోటి రూపాయల కనీస ధరతో బరిలోకి దిగాడు. కాగా, సౌతాఫ్రికా ఆల్‌రౌండర్ మార్కో యాన్సెన్‌ను పంజాబ్ కింగ్స్ రూ. 7 కోట్లను వెచ్చించి కొనుగోలు చేసింది. కృనాల్ పాండ్యను రూ. 5.75 కోట్లను వెచ్చించి బెంగళూరు దక్కించుకుంది. అఫ్గాన్ సంచలన స్పిన్నర్ గజన్‌ఫర్‌ను ముంబై ఇండియన్స్ రూ. 4.80 కోట్లను వెచ్చించి సొంతం చేసుకోవడం విశేషం. గజన్‌ఫర్ రూ. 75 లక్షల కనీస ధరతో వేలంలో నిలిచాడు. భారత ఆటగాడు నితీశ్ రాణాను ముంబై ఇండియన్స్ రూ. 4.20 కోట్లకు కొనుగోలు చేసింది. భారత ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్‌ను గుజరాత్ రూ. 3.20 వెచ్చించి సొంతం చేసుకుంది. ఇక రెండో రోజు వేలంలో పలువురు భారత క్రికెటర్లకు నిరాశే మిగిలింది. అజింక్య రహానె, పృథ్వీషా, మయాంక్ అగర్వాల్, కెఎస్ భరత్, శార్దూల్ ఠాకూర్ తదితరులు కొనుగోలు చేసేందుకు ఫ్రాంచైజీలు ఆసక్తి చూపించలేదు.

# ఆస్ట్రేలియా టూర్ నుంచి అత్యవసరంగా భారత్ బయలుదేరిన గంభీర్

### – కుటుంబ అత్యవసర పరిస్థితుల నేపథ్యంలో స్వదేశానికి గంభీర్
### – రెండో టెస్టు నాటికి మళ్లీ ఆస్ట్రేలియాకు
### – పింక్‌బాల్ టూర్ గేమ్ కోసం రేపు కాన్‌బెర్రాకు టీమిండియా




ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్న భారత జట్టు హెడ్ కోచ్ గౌతం గంభీర్ అత్యవసరంగా ఇంటికి బయలుదేరినట్టు తెలిసింది. కుటుంబ సంబంధమైన అత్యవసర పరిస్థితుల కారణంగానే గంభీర్ స్వదేశానికి వస్తున్నట్టు సమాచారం. అయితే, అడిలైడ్‌లో ప్రారంభం కానున్న రెండో టెస్టు (డే–నైట్ టెస్ట్) నాటికి ఆయన మళ్లీ ఆస్ట్రేలియా చేరుకునే అవకాశం ఉంది.

బోర్డర్–గవాస్కర్ ట్రోఫీలో భాగంగా ఐదు టెస్టులు జరగనుండగా పెర్త్‌లో జరిగిన తొలి టెస్టులో ఘన విజయం సాధించిన భారత్ 1–0తో సిరీస్‌లో ముందంజ వేసింది. ఈ టెస్టులో 295 పరుగుల భారీ తేడాతో గెలిచిన టీమిండియా వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్ ఫైనల్ రేసులోకి దూసుకెళ్లింది. రోహిత్ జట్టు రేపు రెండ్రోజుల పింక్‌బాల్ టూర్ గేమ్ కోసం కాన్‌బెర్రా వెళ్లనుంది. కాగా, భారత్ వెళ్లనున్న గంభీర్ శనివారం నాటి భారత జట్టు ప్రాక్టీస్‌కు అందుబాటులో ఉండదని టీమిండియా వర్గాలు తెలిపాయి.

# ఈ నెల 29న ఐసీసీ సమావేశం...
# టీమిండియాపై నిర్ణయం తీసుకునే అవకాశం!

### పాకిస్థాన్ వేదికగా వచ్చే ఏడాది ఛాంపియన్స్ ట్రోఫీ
### షెడ్యూల్, వేదికల ఖరారుపై చర్చించనున్న ఐసీసీ
### భారత్ పై ఐసీసీ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందన్న దానిపై సర్వత్రా ఆసక్తి




మరి కొన్ని నెలల్లో ఛాంపియన్స్ ట్రోఫీ జరగనున్న నేపథ్యంలో, నవంబరు 29న అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) సమావేశం కానుంది. వచ్చే ఏడాది పాకిస్థాన్ లో జరగనున్న ఛాంపియన్స్ ట్రోఫీ షెడ్యూల్, వేదికల ఖరారు గురించి

ఈ సమావేశంలో చర్చించనున్నారు. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీకి వేదికగా పాకిస్థాన్ ను గతంలోనే ఎంపిక చేశారు. అయితే ఈ టోర్నీలో పాల్గొనేందుకు పాకిస్థాన్ వెళ్లేది లేదని భారత్ స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో, ఈ నెల 29న జరిగే సమావేశంలో ఐసీసీ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందన్న దానిపై ఆసక్తి నెలకొంది.


# డింగ్ లిరెన్ జోరు

### తొలి గేమ్‌లో గుకేశ్ ఓటమి
### – ప్రపంచ చెస్ చాంపియన్‌షిప్




సింగపూర్ : ప్రపంచ చెస్ చాంపియన్‌షిప్‌లో భారత గ్రాండ్‌మాస్టర్ డి. గుకేశ్‌కు తొలి ఆటలోనే నిరాశ ఎదురైంది. సోమవారం జరిగిన తొలి గేమ్‌లో డిఫెండింగ్ చాంపియన్ డింగ్ లిరెన్ విజయం సాధించింది. ప్రపంచ చాంపియన్‌షిప్‌లో14 ఏండ్ల తర్వాత తొలి గేమ్‌లోనే ఫలితం రావటం గమనార్హం. ఓ దశలో సమయం మించిపోతుండగా.. వేగంగా పావులు కదిపిన లిరెన్ తన రాణితో ఫ్రెంచ్ డిఫెన్స్‌లో వేసిన ఎత్తులు గుకేశ్‌ను ఒత్తిడిలో పడేశాయి. చాకచక్యంగా గుకేశ్‌పై ఒత్తిడి పెంచిన లిరెన్ తొలి గేమ్‌లో విజయం సాధించాడు. నేడు గుకేశ్, లిరెన్ రెండో గేమ్‌లో పోటీపడనున్నారు.

# ఐపిఎల్ వేలం- 13 ఏళ్ల బాలుడికే రూ.1.10 కోట్లు



బిహార్ యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ ఐపిఎల్ మెగా వేలంలో 13 ఏళ్లకే జాక్‌పాట్ కొట్టేశాడు. వైభవ్ కనీస ధర రూ. 30 లక్షలు. అయితే అతన్ని సొంతం చేసుకునేందుకు ఆయా ఫ్రాంచైజీలు తీవ్రంగా పోటీపడ్డాయి. చివరికి రాజస్థాన్ రాయల్స్ రూ. 1.10 కోట్లను వెచ్చించి సొతం చేసుకుంది. 2024లోనే ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌కు శ్రీకారం చుట్టిన వైభవ్ అసాధారణ ఆటతో పెను ప్రకంపనలు సృష్టిస్తున్నాడు. 2021లో జన్మించిన వైభవ్ చిన్న వయసులో అసాధారణ బ్యాటర్‌గా అవతరించాడు. ఇప్పటికే రంజీ క్రికెట్‌లో అరంగేట్రం చేశాడు.

# ఢిల్లీని వీడుతూ రిషభ్ పంత్ ఎమోషనల్ పోస్ట్..!

### మెగా వేలంలో పంత్‌ను రూ. 27 కోట్లకు దక్కించుకున్న లక్నో
### ఢిల్లీతో తన జర్నీ ముగిసిందంటూ పంత్ ఎమోషనల్ పోస్ట్
### ఢిల్లీ ఫ్యాన్స్ ప్రేమను ఎప్పటికీ మరిచిపోలేనన్న పంత్




ఈసారి ఐపీఎల్ మెగా వేలంలో అత్యంత ఎక్కువ ధర పలికిన ఆటగాడిగా రిషభ్ పంత్ నిలిచిన విషయం తెలిసిందే. లక్నో సూపర్ జెయింట్స్ పంత్‌ను ఏకంగా రూ. 27కోట్లకు కొనుగోలు చేసింది. తద్వారా ఐపీఎల్ చరిత్రలోనే అత్యధిక ధర పలికిన ఆటగాడిగా పంత్ రికార్డు సృష్టించాడు. ఇక ఐపీఎల్ వేలంలో లక్నోకు వెళ్లిపోయిన పంత్ ఢిల్లీని వీడుతూ అభిమానులను ఉద్దేశించి 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా ఎమోషనల్ పోస్టు చేశాడు. "ఢిల్లీ క్యాపిటల్స్‌తో ప్రయాణం చాలా అద్భుతమైంది. మైదానంలో ఎన్నో ఉత్కంఠభరితమైన క్షణాలు. నేను టీనేజర్‌గా ఇక్కడికి వచ్చాను. తొమ్మిదేళ్లలో ఎంతో ఎత్తుకు ఎదిగాను. అందుకు అభిమానులే కారణం. అభిమానులారా... నా ఈ ప్రయాణాన్ని మీరు ఎంతో విలువైనదిగా మార్చారు. మీరు ఎల్లప్పుడూ నాకు మద్దతుగా నిలిచారు. నా జీవితంలో కఠిన సమయాల్లో అండగా ఉన్నారు. వేరే జట్టుకు వెళు_న్నా మీ ప్రేమ, మద్దతును నా హృదయంలో పదిలంగా దాచుకుంటాను. మైదానంలోకి వచ్చినప్పుడల్లా మిమ్మల్ని ఎప్పటిలాగే అలరించడానికి ప్రయత్నిస్తాను. నా ఈ జర్నీని ఇంత ప్రత్యేకంగా మార్చినందుకు ధన్యవాదాలు" అని పంత్ తన ట్వీట్‌లో రాసుకొచ్చాడు.

# ఆస్ట్రేలియా జట్టులో విభేదాలు?..
# చర్చనీయాంశంగా మారిన హేజిల్‌వుడ్ వ్యాఖ్యలు

### హేజిల్‌వుడ్ వ్యాఖ్యలపై మాజీ దిగ్గజం గిల్‌క్రిస్ట్ సందేహాలు
### గేమ్ ప్లాన్ గురించి బ్యాటర్లను అడగాలన్న హేజిల్‌వుడ్
### పెర్త్ టెస్ట్ మూడవ రోజు ఆట ముగిశాక ఆసక్తికర వ్యాఖ్యలు
### డ్రెసింగ్ రూమ్ లో ఐక్యతపై గిల్‌క్రిస్ట్ అనుమానాలు




పెర్త్ వేదికగా భారత్ చేతిలో ఘోరంగా ఓడిపోయిన ఆస్ట్రేలియా జట్టులో విభేదాలు ఏర్పడ్డాయా?. డ్రెస్సింగ్ రూమ్‌లో ఆటగాళ్లు సమష్టిగా నిర్ణయాలు తీసుకోవడం లేదా?.. అంటే ఔననే సందేహాలు వ్యక్తం చేస్తున్నాడు ఆసీస్ మాజీ దిగ్గజం ఆడమ్ గిల్‌క్రిస్ట్. నాలుగవ రోజును అనుసరించే గేమ్ ప్లాన్ ఏమిటని పేసర్ జాస్ హేజిల్‌వుడ్‌ను ప్రశ్నించగా... బహుశా ఆ ప్రశ్నను బ్యాటర్లలో ఒకర్ని అడగాలని అతడు సమాధానమివ్వడం అనుమానాస్పదంగా ఉందని గిల్‌క్రిస్ట్ పేర్కొన్నాడు.

"ఈ బ్యాట్స్‌మెన్లను కాదని ఏం ప్లాన్ చేయగలం. నేను విశ్రాంతి తీసుకోవచ్చు. చిన్నపాటి ట్రీట్‌మెంట్ కూడా తీసుకోవాలి. బహుశా నేను తదుపరి టెస్ట్ కోసం ఎదురుచూస్తుంటాను" అని హేజిల్‌వుడ్ చెప్పాడని, పెర్త్ టెస్టులో భారత్ సంపూర్ణ ఆధిపత్యం చెలాయించిన మూడవ రోజు ఆట ముగిసిన తర్వాత అడగగా ఇలా స్పందించడం చూస్తుంటే డ్రెసింగ్ రూమ్‌లో విభేదాలకు అవకాశం ఉన్నట్టు అనిపిస్తోందని సందేహం వ్యక్తం చేశాడు. అయితే విభేదాలు నిజంగా ఉన్నాయో లేవో తనకు తెలియదని గిల్‌క్రిస్ట్ పేర్కొన్నాడు. తాను అతిగా అభివర్ణిస్తుండవచ్చు అని పేర్కొన్నాడు.

పెర్త్ టెస్ట్‌లో నాల్గవ రోజు ఆట సందర్భంగా 'ఫాక్స్ స్పోర్ట్స్'తో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశాడు. "బ్యాటర్లు ఏం చేయాలనుకుంటున్నారో దానికే కట్టుబడి ఉంటున్నారని నేను ఊహిస్తున్నాను. ఉదయాన్నే చర్చిస్తారని భావిస్తున్నా. మ్యాచ్‌లో ఎలా ముందుకు సాగాలి, ఎలా మెరుగుపడాలనే ప్రణాళికల గురించి మాట్లాడతారని అనుకుంటున్నా" అని పేర్కొన్నారు.

హేజిల్‌వుడ్ వ్యాఖ్యల నుంచి అర్థం చేసుకోవాల్సింది ఇంకేమైనా ఉందా? అని మాజీ ఓపెనర్ డేవిడ్ వార్నర్‌ని గిల్‌క్రిస్ట్ ప్రశ్నించాడు. అప్పుడు వార్నర్ స్పందిస్తూ.. ఒక సీనియర్ ఆటగాడిగా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్నప్పుడు బాధ్యతగా ఉండాలని హేజిల్‌వుడ్‌కు సలహా ఇచ్చాడు. బ్యాటర్లు అందరూ బ్యాటింగ్ గురించి ఆలోచిస్తుంటారని అన్నాడు. పెర్త్ టెస్టులో బ్యాటర్లు పెద్దగా పరుగులు చేయలేదు కాబట్టి ఒక సీనియర్ బౌలర్‌గా జట్టుకు మద్దతు ఇవ్వాలని, హేజిల్‌వుడ్ వ్యాఖ్యలు బహుశా అలాంటి భరోసా ఇవ్వవని డేవిడ్ వార్నర్ వ్యాఖ్యానించాడు. జట్టు వైపు వేళ్లు చూపిస్తుండవచ్చు, కానీ డ్రెసింగ్ రూమ్‌లో విభేదాలు ఉన్నాయని తాను భావించడం లేదని వార్నర్ అభిప్రాయపడ్డాడు.

# మళ్లీ అగ్రస్థానంలోకి టీమిండియా

### ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్



పెర్త్: ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్‌లో టీమిండియా మళ్లీ అగ్రస్థానంలోకి దూసుకెళ్లింది. బోర్డర్‌గవాస్కర్ ట్రోఫీలో భాగంగా ఆస్ట్రేలియాతో జరిగిన తొలి టెస్టులో భారత్ 295 పరుగుల భారీ తేడాతో ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే.

ఈ గెలుపుతో భారత్ డబ్ల్యూటిసి పాయింట్ల పట్టికలో తిరిగి మొదటి స్థానానికి చేరుకుంది. న్యూజిలాండ్‌తో సొంత గడ్డపై జరిగిన మూడు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో వైట్‌వాష్‌కు గురి కావడంతో భారత్ అగ్రస్థానాన్ని కోల్పోయింది. అయితే ఆస్ట్రేలియాపై భారీ విజయం సాధించడంతో మళ్లీ టాప్‌కు దూసుకెళ్లింది.

ప్రస్తుతం 61.11 శాతంతో భారత్ మొదటి స్థానంలో కొనసాగుతోంది. డబ్ల్యూటిసిలో ఇప్పటి వరకు 15 టెస్టులు ఆడిన 9 మ్యాచుల్లో విజయం సాధించి ఐదింటిలో పరాజయం చవిచూసింది. ఒక టెస్టు డ్రాగా ముగిసింది. ఇప్పటి వరకు భారత్ ఖాతాలో 98 పాయింట్లు ఉన్నాయి. ఆస్ట్రేలియా 57.69 శాతంతో రెండో స్థానంలో నిలిచింది. ఆస్ట్రేలియా ఇప్పటి వరకు 13 మ్యాచులు ఆడి 8 విజయాలను సొంతం చేసుకుంది. మరో ఐదింటిలో ఓటమి పాలైంది. శ్రీలంక (55.56), న్యూజిలాండ్ (54.55), దక్షిణాఫ్రికా (54.17) టాప్5లో కొనసాగుతున్నాయి.

# మెగా వేలంలో స్టార్ క్రికెటర్లకు షాక్..

### మెగా వేలంలో అమ్ముడుపోని వార్నర్, కేన్, మయాంక్
### శార్దూల్, పృథ్వీ, సర్ఫరాజ్‌లకు నిరాశే
### వీరిపై ఆసక్తి చూపని ఫ్రాంచైజీలు



జెడ్డా: సౌదీ అరేబియాలోని జెడ్డా నగరం వేదికగా ఆది, సోమవారాల్లో జరిగిన ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్) మెగా వేలం పాటలో పలువురు స్టార్ క్రికెటర్లకు షాక్ తగిలింది. ఒకప్పుడూ ఐపిఎల్‌లో కోట్లాది రూపాయలకు అమ్ముడు పోయి పెను ప్రకంపనలు సృష్టించిన ఆటగాళ్లు ఈసారి ఆయా ఫ్రాంచైజీలు మొండి చెయ్యి ఇచ్చాయి. ఐపిఎల్‌కే ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన క్రికెటర్లలో ఒకరిగా పేరున్న డేవిడ్ వార్నర్ (ఆస్ట్రేలియా), కేన్ విలియమ్సన్ (న్యూజిలాండ్), జానీ బెయిర్‌స్టో (ఇంగ్లండ్), మహ్మద్ నబి (అఫ్గాన్), షకిబ్ (బంగ్లాదేశ్), ముస్తఫిజుర్ (బంగ్లాదేశ్), టిమ్ సౌథి, ఫిన్ అలెన్ (కివీస్), స్టీవ్ స్మిత్ (ఆస్ట్రేలియా) తదితరులను కొనేందుకు ఫ్రాంచైజీలు ఆసక్తి చూపించలేదు. రెండు రోజుల పాటు సాగిన వేలం ఏ ఒక్క ఫ్రాంచైజీ కూడా వీరిను పట్టించుకోలేదు. వీరితో భారత స్టార్ క్రికెటర్లు ఉమేశ్ యాదవ్, శార్దూల్ ఠాకూర్, పృథ్వీషా, సర్ఫరాజ్ ఖాన్, మయాంక్ అగర్వాల్, శివమ్ మావి, నవ్‌దీప్ సైని తదితరులను ఫ్రాంచైజీలు పట్టించుకోలేదు. వీరిని వారి కనీస ధరకు కూడా కొనేందుకు జట్టు యాజమాన్యాలు ఇష్టపడక పోవడం గమనార్హం.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**